




# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :271 | 25 మంగళవారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari




## తెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్ర...

### - అమెరికా టూర్ రద్దును ఊరికే వదలబోం...

- గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మోడీ
- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని వ్యవహారం
- పార్లమెంటులో కాంగ్రెస్ ఖచ్చితంగా నిలదీస్తుంది
- నన్ను అడ్డుకున్నా.. నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ మండిపాటు

హైదరాబాద్,ఆగస్ట్24( ప్రజా వీక్షణం ):

పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిం దని ఆరోపించారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు. అయితే అందుకు విరుద్ధంగా కేంద్ర విధానాలు ఉన్నాయని అన్నారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లండన్ నుంచి తిరిగి వచ్చిన తరవాత సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ట్రిలియన్ డాలర్ల ఎకానమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొన్నారు. మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారని..

...మిగతా 2 లో...

## తెలంగాణలో పాలిటెక్నిక్ కాలేజీల బంద్

- జీవో 97ను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆందోళన
- రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల బంద్‌కు పిలుపు
- జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 97పై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

...మిగతా 2 లో...



## మహిళలకు తమిళ సిఎం విజయ్ వరాలు

- ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల ప్రకటన
- ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత బస్సు సౌకర్యం

చెన్నై,ఆగస్ట్24( ప్రజా వీక్షణం ):

తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు సోమవారం పలు సంక్షేమ పథకాలను ప్రారంభిం చనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్న పూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

## కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన

- పార్టీలో ఎవరైనా నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం
- సీఎంపై కుమార్తె వ్యాఖ్యలతో కొండా సురేఖకు షోకాజ్ నోటీసు
- కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమంటూ మంత్రి ఇచ్చిన వివరణ





తెలంగాణ మంత్రి కొండా సురేఖకు పార్టీ క్రమశిక్షణా సంఘం షోకాజ్ నోటీసు జారీ చేసిన ఉదంతంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై తాను బహిరంగంగా వ్యాఖ్యానించబోనని, క్రమశిక్షణా సంఘమే దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు.ఇటీవల వరంగల్ జిల్లా గీసుగొండలో నిర్వహించిన మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలో ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి ఆమె చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న టీపీసీసీ క్రమశిక్షణా సంఘం, వివరణ కోరుతూ మంత్రి సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.

...మిగతా 2 లో...

## నాపై నిఘా పెట్టారు.. సీఎం సోదరుడిపై ఎంపీ అర్వింద్ సంచలన ఆరోపణలు

- ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాలతో తనపై నిఘా పెట్టారని అర్వింద్ ఆరోపణ
- ఏసీపీ స్థాయి అధికారి తన కదలికలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడి
- డీజీపీ సీవీ ఆనంద్‌ను ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్
- పోలీసులు రాజ్యాంగానికా, సీఎం కుటుంబానికా జవాబుదారీ అని ప్రశ్న



నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సోమవారం తెలంగాణ ప్రభు త్వం, పోలీసు యంత్రాంగంపై సంచ లన ఆరోపణలు చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి ఆదే శాల మేరకు, ఒక ఏసీపీ స్థాయి అధి కారి తన కదలికలపై నిఘా ఉంచినట్లు ఆయన ఆరోపించారు.

...మిగతా 2 లో...



## రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే లేఖ

- అన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు కాక్రోచ్ జనతా పార్టీ లేఖ
- విద్యను అత్యవసర ప్రాధాన్యత అంశంగా చూడాలని విజ్ఞప్తి
- ప్రభుత్వ పాఠశాలలపై రాష్ట్రాల వారీగా సమగ్ర డేటా కోరిన సీజేపీ
- విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడమే లక్ష్యమని వెల్లడి

దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల స్థితిగ తులను మెరుగుపరచడమే లక్ష్యంగా 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) సంస్థ కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా ఆ సంస్థ ప్రతినిధి అభిజీత్ దీప్కే, అన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు లేఖలు రాశారు. విద్యను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠ శాలల పనితీరు, మౌలిక సదుపాయాలు, విద్యా ర్థుల ప్రవే శాలు, ఉపాధ్యాయ ఖాళీలు వంటి కీలక అంశా లకు సంబంధించి రాష్ట్రాల వారీగా సమగ్రమైన, పారదర్శకమైన గణాంకాలను అందజేయాలని అభిజీత్ దీప్కే కోరారు.

...మిగతా 2 లో...

## హెచ్‌ఎండిఏ కమిషనర్‌తో రఘు నందన్ రావు భేటీ

- పెండింగ్ రోడ్డు, రైల్వే పనుల పూర్తికి అభ్యర్థన

హైదరాబాద్,ఆగస్ట్24( ప్రజా వీక్షణం ):



మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు కీలక సమస్యలపై హెచ్‌ఎండీఏ కమిషనర్, మెట్రో రైల్వే మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి చర్చించినట్లు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగింపు అంశంపై చర్చిం చడం జరిగింది. పటాన్‌చెరు ఎగ్జిట్-3 నుంచి ఎగ్జిట్ -4, సుల్తాన్‌పూర్ మధ్య పెండి ంగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణ పను లను త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. కొల్లూరు ఎగ్జిట్ -2 వద్ద పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగిందని అన్నారు.

## కాంగ్రెస్ పెద్దలు తీసుకునే నిర్ణయం కోసం వేచిచూస్తున్నాం...

- కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనలో కొండా సుష్మిత వ్యవహారం
- సోషల్ మీడియాతో బతికేస్తున్న కెటిఆర్
- మెదక్‌లో కాంగ్రెస్ సమావేశంలో పిసిసి చీఫ్



మెదక్,ఆగస్ట్24( ప్రజా వీక్షణం ):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. సోమవారం మెదక్ హౌసింగ్ బోర్డులోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు. ఇప్పటికే ప్రిలిమినరీ రిపోర్ట్‌ను ఏఐసిసికి అందజేశామని..

...మిగతా 2 లో...

## అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తే అంతే సంగతులు...

- ఒక్కచుక్క చమురును కూడా సరఫారా కానివ్వం
- ఇరాన్ మరోమారు ఘాటు హెచ్చరికలు

న్యూఢిల్లీ,ఆగస్ట్24

( ప్రజా వీక్షణం ):

అమెరికా తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది.

...మిగతా 2 లో...



# తెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్ర...

మొదటిపేజీ తరువాయి

దేశానికి ప్రధాన మంత్రిగా వ్యవహరించడం లేదని సీఎం విమర్శించారు. గుజరాత్ నేతలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. గుజరాత్ ఆధిపత్యానికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎం పర్యటనకు నిరాకరించడం 4కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఇది స్పష్టమైన రాజకీయ వివక్ష, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో ఆ రాష్ట్ర సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడ పర్యటించిన విషయాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తమ పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం పదే పదే తెలంగాణ వ్యతిరేక భావజాలాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించుకొనేందుకు కుట్రలు చేశారంటూ మండిపడ్డారు. టీబీజేపీ నేతలు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విచక్షణ కోల్పోయి ప్రభుత్వం, తన అధికారిక పర్యటనలపై బీజేపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలపై ఆరోపణలు చేయదలచుకోలేదని.. ఎందుకంటే వారికి ఆ స్థాయి లేదంటూ వ్యాఖ్యానించారు. పెట్టుబడుల సాధన కోసం గతంలోనూ విదేశీ పర్యటనకు వెళ్లామని వివరించారు. ఢిల్లీలో ఉన్న కొందరు బీజేపీ నేతలు కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తన అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పారని మండిపడ్డారు. 'మేము ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నా పర్యటన పూర్తి వివరాలు కేంద్రానికి ఇచ్చాం. విద్య, క్రీడల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం. అమెరికా పర్యటనలో ప్రఖ్యాత యూనివర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని కేంద్రానికి చెప్పాం. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ మాకు బదులిచ్చిందని అన్నారు. అందుకే ఇంగ్లండ్ పర్యటనకు అనుమతి ఇచ్చారు.. అమెరికా పర్యటనను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. గుజరాత్ సీఎంకి అమెరికా, కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే. తిరస్కరణకు రాజకీయ కారణాలు చెబుతున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీబీజేపీ ఎంపీలు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన. విదేశాల్లో ఉండగా స్పందిస్తే.. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు. కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచిదని హితవుపలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అవసరం లేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదన్నారు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మమ్దానీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్. ఆయనేమీ అసాంఘిక శక్తికాదు కదా అని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యూనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉందన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తే అంతే సంగతులు

మొదటిపేజీ తరువాయి

హోర్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై అమెరికా కొత్త ఆర్థిక ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రెజాయీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆర్థిక యుద్ధం కొనసాగితే హోర్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే కాకుండా పర్షియన్ గల్ఫ్ నుంచి కూడా ఒక్క చుక్క చమురునూ ఎగుమతి చేయనీయమని రెజాయీ హెచ్చరించారు. అమెరికా ఆర్థిక చర్యలకు మద్దతు ఇచ్చే లేదా వాటిలో భాగస్వాములయ్యే దేశాలను కూడా ఇరాన్ శత్రువులుగా పరిగణిస్తుందని రెజాయీ హెచ్చరించారు. అలాంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్‌పై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలకు సిద్ధమవుతోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ చర్యలను 'ఎకనామిక్ డీ-డే'గా అభివర్ణించారు. ఇరాన్‌తో వాణిజ్యం కొనసాగించే దేశాలు, సంస్థలపై కూడా కొత్త ఆంక్షలు విధించే అవకాశం ఉందన్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై గరిష్ఠ ఒత్తిడి తీసుకురావడమే తమ ఉద్దేశమని వాషింగ్టన్ చెబుతోంది. అయితే ఇరాన్ మాత్రం ఈ ఆంక్షలను ఎదుర్కొంటామని స్పష్టం చేస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ ఇప్పటికే కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ మార్గంలో నౌకల రాకపోకలు భారీగా తగ్గాయి. ఈ వారాంతంలో 20 కంటే తక్కువ వాణిజ్య నౌకలు మాత్రమే హోర్ముజ్ గుండా వెళ్లినట్లు నౌకాయాన సమాచారం వెల్లడించింది. హోర్ముజ్ ద్వారా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

# తెలంగాణలో పాలిటెక్నిక్ కాలేజీల బంద్

మొదటిపేజీ తరువాయి

ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్త పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చింది.పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను బలోపేతం చేయాల్సింది పోయి, ఈ నిర్ణయం ద్వారా వాటిని ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించింది.ఈ నూతన విధానం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశం పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా రేపు చేపట్టనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థులకు పిలుపునిచ్చింది.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దుం మొహియుద్దీన్

## -నేడు అయన వర్ధంతి

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దుం మొహియుద్దీన్ ..ఆయన 1908 ఫిబ్రవరి 4న మెదక్, హైదరాబాద్ స్టేట్ లో ఆయన జన్మించారు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934-37) హాస్టల్‌లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు. 1930-40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహుదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు."రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్ డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు.మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం.హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956-1969), భారత కార్మిక వర్గ విప్లవ చరిత్రలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ.నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు.1952-55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953-54) పనిచేశాడు.1969, ఆగష్టు 25 తేదీన గుండెపోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్‌నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు .




# నాపై నిఘా పెట్టారు.. సీఎం సోదరుడిపై ఎంపీ అర్వింద్ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ఉద్దేశించి ఆయన ఒక పోస్ట్ చేశారు."డీజీపీ సీవీ ఆనంద్ గారూ, మీరు నాకు దశాబ్దాలుగా తెలుసు. మిమ్మల్ని ఎప్పుడూ ఒక సమర్థవంతమైన అధికారిగానే పరిగణించాను. అయితే, ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాల మేరకు ఒక ఏసీపీ స్థాయి అధికారికి నా కదలికలను పర్యవేక్షించే బాధ్యతను అప్పగించినట్లు నా దృష్టికి వచ్చింది" అని అర్వింద్ తన పోస్టులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన పోలీసుల పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "తెలంగాణ పోలీసులు రాజ్యాంగానికి, చట్టబద్ధమైన అధికార యంత్రాంగానికి లోబడి పనిచేస్తారా? లేక ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆదేశాల మేరకు నడుచుకుంటారా? అనేది ఇక్కడ ఉత్పన్నమవుతున్న ప్రాథమిక ప్రశ్న" అని ఆయన నిలదీశారు. పోలీసులు కేవలం చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండాలని, ఏ రాజకీయ కుటుంబానికీ కాదని తాను ఆశిస్తున్నట్లు అర్వింద్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పెద్దలు తీసుకునే నిర్ణయం కోసం వేచిచూస్తున్నాం...

మొదటిపేజీ తరువాయి

డిటైల్డ్ రిపోర్ట్ వచ్చాక పెద్దలు ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. కాంగ్రెస్ పెద్ద పార్టీ కాబట్టి చెప్పుకునే స్వేచ్ఛ ఎక్కువ ఉంటుందని మహేశ్ తెలిపారు. స్వేచ్ఛ హద్దులు దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని.. తనతో సహా అందరూ హద్దుల్లో ఉంటే మంచిదన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉన్నట్టుగానే కాంగ్రెస్ కుటుంబంలో కూడా ఉంటాయన్నారు. 'కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది.. ఇది సీఎం మాట, నా మాట, మీనాక్షి నటరాజన్ మాట. ఎవ్వరికీ కూడా 100 శాతం న్యాయం చేయలేం.. నేను వాస్తవాలు మాట్లాడతా. 70 శాతం పదవులు పాత కాంగ్రెస్ నాయకులకే దక్కేలా అధిష్ఠానం హామీ ఇచ్చింది. ములుగులో మంత్రి సీతక్క పాత నాయకులకే పదవులు ఇచ్చారని తెలిపారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మహేశ్ మండిపడ్డారు. సోషల్ మీడియాపై కేటీఆర్ ఆశలు పెట్టుకున్నారని.. కత్తి దూసినోడు కత్తికే చనిపోతాడు అన్నట్టు కేటీఆర్‌ను సోషల్ మీడియానే ఖతం చేస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు బిఆర్ఎస్ చేసిన దోపిడీ, భూ దందా, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదన్నారు. మల్లన్నసాగర్ కట్టేటప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకి పంపారో జనాలు మర్చిపోలేదని తెలిపారు. ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో మెదక్ ఎంపీ రఘునందన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత ప్రధాని మోదీది అంటూ విరుచుకుపడ్డారు. మోదీ హవా తగ్గిందని.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆయన ఇంటికి పోక తప్పదన్నారు. ప్రజలు 39 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా ఇస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో ప్రజాస్వామ్య తక్కువన్నారు. దళితుడు రాజయ్య డిప్యూటీ సీఎంగా ఉంటే రాత్రికి రాత్రే పదవి నుంచి తొలగించారని, ఈటల రాజేందర్‌ను మెడ పట్టి గెంటేశారని మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

# కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన

మొదటిపేజీ తరువాయి

షోకాజ్ నోటీసుకు మంత్రి కొండా సురేఖ ఇప్పటికే లిఖితపూర్వక సమాధానం సమర్పించారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని, ఆ అంశానికి తనను బాధ్యురాలిని చేయవద్దని వివరణలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎవరూ అతీతులు కారని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# మహిళలకు తమిళ సిఎం విజయ్ వరాలు

మొదటిపేజీ తరువాయి

లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత ఎల్‌పీజీ సిలిండర్ల పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ పండుగ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకం కింద సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. అలాగే రాష్ట్ర ఖజానాపై ఏడాదికి సుమారు రూ.4,000 కోట్ల వ్యయం పడనుంది. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత విస్తరిస్తూ 'వెట్రి పయన తిట్టం' పథకాన్నీ సీఎం విజయ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రకటించడంతో పాటు మహిళల కోసం దీని పరిధిని విస్తరించారు. ఇకపై ఎక్స్‌ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్, డీలక్స్ సర్వీసుల బస్సుల్లోనూ మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నారు. ఉచిత ప్రయాణం పొందేందుకు ఆదాయ పరిమితి, ప్రయాణాల సంఖ్యపై ఎలాంటి నిబంధనలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. కాగా, గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అలాగే, అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. చెన్నై శివార్లలోని పరందూర్‌లో రెండో విమానాశ్రయం నిర్మించాలన్న ప్రతిపాదనను తమ ప్రభుత్వం విరమించుకుంటున్నట్లు తెలిపారు. విమానాశ్రయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్న వారికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.'పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టును విరమించుకుంటున్నాం.ప్రతిపాదిత విమానాశ్రయానికి వ్యతి రేకంగా పోరాడుతున్న నిరసనకారులకు నేను అండగా ఉంటా' అని విజయ్ పేర్కొన్నారు.

# రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే లేఖ

మొదటిపేజీ తరువాయి

దేశంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రస్తుత దుస్థితిపై సీజేపీ ఆందోళన వ్యక్తం చేసింది. వివిధ రాష్ట్రాల్లోని పాఠశాలల స్థితిగతులను బేరీజు వేయడానికి, వ్యవస్థలోని లోపాలను గుర్తించి సరిదిద్దడానికి ఈ సమాచారం ఎంతో దోహదపడుతుందని సంస్థ అభిప్రాయపడింది.వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన ఈ సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అభిజీత్ దీప్కే తన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగంలో జవాబుదారీతనం, పారదర్శకతను పెంపొందించడమే ధ్యేయంగా సీజేపీ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
25 మంగళవారం ఆగస్టు 2026
3
www.prajaveekshanam.in

# సంపాదకీయం

## ధరాఘాతంపై సమీక్షించని పాలకులు

పాలక పార్టీలకు రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదు. ఓట్లకోసం పథకాలను తీసుకుని వెళ్లడం, మధ్యతరగతి ప్రజలపై భారం మోపం తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారడం లేదు. రాజకీయ పార్టీలు కూడా ఉచిత హామీలపై పాలక పార్టీలను నిలదీయడం తప్ప, ధరలఅపై ధర్నాలు చేసిన సందర్భాలు కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెవలడమెలా అన్న ప్రణాళికలు సిద్దం చేసుకుంటు న్నారు. ఇందుకు అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కేంద్రంలోని బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ తీరు కూడా అదే విధంగా ఉంది. తాము చేసిందే పాలన అన్న విధంగా ప్రచారం చేసుకుంటు న్నాయి. నిత్యావసర ధరలు మొదలు, సిమెంట్, విమానయాన ధరుల అందనంత ఎత్తుకు పోతున్నాయి. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు నకరయాతన పడుతున్నారు. ఒకటని లేకుండా క్రమంగా ధరలు పెంచే స్తున్నారు. చక్కెర, బెల్లం, పూలు, పండ్లు.. ఇలా ప్రతి వస్తువు ధర అమాంతం పెరిగిపోతోంది. ఎల్‌నినో బూచి చూపి ఫైన్ రైస్ రకం బియ్యం అమాంతంగా పెంచేశారు. కిలో 80 రూపాయాలకు బియ్యం ధరలు ఎగబాకాయి. బహిరంగ మార్కెట్లో సన్నరకాల ధాన్యం లభ్యత తగ్గడం..కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడం, సరఫరా వ్యవస్థలో ఒత్తిడి.. ధరల పెరుగుదలకు కారణాలని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు పౌరసరఫరాల సంస్థ అవసరాలకు మించి సేకరించిన ధాన్యం సుమారు 20 లక్షల టన్నుల వరకు ఉండగా..అందులో అధిక మొత్తంలో సన్నాలే ఉన్నాయి. ఈ వడ్లను వేలంలో అమ్మే పక్రియకు స్పందన రాకపోవడంతో సరకంతా మిల్లర్లు, గోదాముల దగ్గరే ఉండటం కూడా మరో కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చింతపండు రెండువందలకు పైనే పెరిగింది, చక్కర ధరలు కూడా మెల్లగా పెంచుతూ.. అనూహ్యంగా పెరిగాయి. అందరూ ఫ్రీ డయాబిటిక్ కనుక వీటి ధరలు పెరిగినా ఫర్వాలేదని బీహార్‌కు చెందిన ఓ మంత్రి ఎకసక్కెంగా మాట్లాడారు. నిజానికి పాలకులు చేస్తున్న దుబారా ఖర్చులకు మాత్రం కళ్లెం పడడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేంటి వంటకు,పూజలకు ,పెళ్ళిల్ల వరకు అవసరమయ్యే అన్ని వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉల్లిగడ్డ నెలరోజుల్లోనే దాదాపు రెట్టింపైంది. జులై నాలుగో వారంలో కిలో రూ.22-26 ఉంటే.. ఇప్పుడు రూ.45-52కి చేరింది. జూన్ మొదటి వారంతో పోలిస్తే వెల్లుల్లి కిలో ధర రూ.120-130 నుంచి రూ.250 అంటే దాదాపు వంద శాతం వరకు పెరిగింది. ఎండుమిర్చి రూ.240 నుంచి రూ.300కి చేరింది. వంటనూనెల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. లీటర్ నూనె ప్యాకెట్ 175కు చేరింది. బెల్లం కేజీకి రూ.55 నుంచి రూ.70-75కి పెరిగింది. పండగలు, శుభాకార్యాల్లో పిండివంటలు తప్పనిసరైన నేపథ్యంలో ఇది మరో భారమైంది. ఇక పెళ్లిళ్లు.. బోనాలు, శ్రావణమాస పూజల నేపథ్యంలో పూలకు గిరాకీ ఏర్పడగా..వ్యాపారులు దాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. బోనాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కోసారి జరుగుతుండటంతో ఆ సమయాల్లో ప్రాంతాల వారీగా పెంచేస్తు న్నారు. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కనీసం పుస్తెలు చేయించే పరిస్తితి కూడా లేకుండా పోతోంది. బంగారనం ధరల మాఫియా ప్రపంచాన్ని శాసిస్తోంది. బంగారం షాపుల వారు కల్తీల, తరుగు, జిఎస్టీ పేరుతో దోచేస్తున్నారు. పెళ్లి బడ్జెట్‌లో బంగారం పెద్ద భాగం. పెరిగిన ధరలతో మంగళసూత్రం సహా ఆభరణాల కొనుగోలు ఖర్చు తలచుకుంటేనే భయమేస్తోందని పెళ్లిళ్లు చేసే కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తు న్నాయి. ఇక నిత్యం వాడుకునే ఉల్లిగడ్డ ధరలు కూడా అనూహ్యంగా పెరిగాయి. కిలో 45కు తక్కువగా అమ్మడం లేదు. ఇదే కోవలో ఎండుమిర్చి, వెల్లుల్లి ధరలు కూడా భయపెడుతున్నాయి. ఇలా చెప్పకుంటూ పోతే ధరల జాబితా చాంతాండంత తయార వుతోంది. ఇక ఇల్లు కట్టుకునాలనుకునే వారికి సిమెంటు,స్టీలు, ఇటుక, ఇసుక ధరలు చిర్రెత్తిస్తున్నాయి. ఇకపోతే మందుల ధరలు, ఆస్పత్రుల ఖర్చులు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే నిత్యావసర ధరల పెరుగుదల కారణంగా సామాన్యుడి నెలవారీ ఇంటి ఖర్చు అమాంతంగా పెరగడంతో తలపట్టుకునే పరిస్థితి వచ్చింది. అయితే ఉత్పత్తి తగ్గడం, సరఫరా ప్రభావం వంటికారణాలతో వ్యాపారులు రోజుకో లెక్క చెబుతున్నారు. ఇలా ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు సమీక్షించడం లేదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులను నిలదీయడం లేదు. జనాభాకు తగ్గట్లుగా పంటుల పండుతున్నాయా లేదా అన్నది చూడడం లేదు. దేశంలో ఏయే పంటలు ఎంత పండుతున్నాయి..ఎంతెంత నిల్వలు ఉంటున్నాయో లెక్కలు వేయడం లేదు. ఏ సరుకు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతేందో గమనించడం లేదు. బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయడం లేదు. ఇక విమాన ప్రయాణాన్ని సామాన్యులకు చేరువ చేస్తామిన గొప్పలు చెబుతున్న మోడీ సర్కార్ విమాన ధరలను గమనించడం లేదు. విమాన సంస్థలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇలాంటి వారంతా పాలకులుగా ప్రజలకు ఏం సందేశం ఇస్తారో చెప్పాలి. నిరసనలు చేసేవారు ధరల పెరుగుదలపై నిలదీయాలే తప్ప రాజకీయ ప్రయోజానాల కోసం కాదు. విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. పార్లమెంట్ సమావేశాలను కేవలం ఆందోళనతో భ్రష్టు పట్టించింది. ఇది కూడా ప్రజలపై భారం మోపే చర్య తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా ప్రజలు గమనించాలి. ప్రజాప్రతినిదులు వచ్చినప్పుడు ప్రలే నిలదీయాలి. అప్పుడైనా చలనం వస్తుందేమో చూడాలి.

# సంతాప తీర్మానం:....అన్నేపాక సుందర్ రావు అకాల మృతికి నందిగామ బార్ అసోసియేషన్ ఘన నివాళి

### ప్రజాస్వామ్య వాది, సీనియర్ న్యాయవాది అన్నేపాక సుందర్ రావు మృతి పట్ల నందిగామ బార్ అసోసియేషన్ దిగ్భ్రాంతి

నందిగామ । ఆగస్టు 24 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది అన్నేపాక సుందర్ రావు అకాల మృతి పట్ల నంది గామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో స్థానిక కోర్టు ప్రాంగణం లో ఒక ప్రత్యేక సంతాప సభను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నందిగామ బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రియమైన సహచరునికి కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నందిగా మ బార్ అసోసియేషన్ సభ్యులందరూ సుందర్ రావు ఆకస్మిక మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని మరియు సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నందిగా మ బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఒక అధికారిక సంతాప తీర్మానాన్ని ఆమోదించారు. న్యాయవాద వృత్తిలో అన్నేపాక సుందర్ రావు అందించిన విశేషమైన సేవలను, వృత్తి పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించుకున్నారు. తోటి న్యాయవాదు లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శనం చేసిన ఆయన మంచిత నాన్ని, నైతిక విలువలను కొనియా డారు. న్యాయ వ్యవస్థకు, సంఘానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీ యమని అభిప్రాయపడ్డారు .న్యాయవాద లోకానికి ఇది అత్యంత విచారకరమైన మరియు తీరని లోటు. అన్నేపాక సుందర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నా ము. ఈ సంతాప సభలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కరిముల్లాతో పాటు కార్యవర్గ సభ్యులు,



సీనియర్, జూనియర్ న్యాయవాదులు అందరూ పాల్గొన్నారు.

# నందిగామ పట్టణ స్థాయి తెలుగు భాషా పోటీలలో కాకతీయ అపోలో విద్యార్థుల అద్భుత జయకేతనం!

నందిగామ, ఆగస్టు 24 (ప్రజా వీక్షణం):

తెలుగు భాషా మాధుర్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే లక్ష్యంతో ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో 'తెలుగు భాషా సాంస్కృతిక సారథి చైతన్య దీపిక' సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా పట్టణ స్థాయి తెలుగు భాషా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నందిగామలోని ప్రముఖ విద్యా సంస్థలైన కాకతీయ అపోలో ఇంగ్లీష్ మీడియం స్కూల్, ది క్లెవర్ నెస్ట్ స్కూల్ మరియు సీబీస్ కాకతీయ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించారు. ముఖ్యంగా కాకతీయ అపోలో విద్యా సంస్థల విద్యార్థులు వివిధ విభాగాలలో హోరాహోరీగా సాగిన పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాలలో విజేతలుగా నిలిచి పాఠశాలల కీర్తి ప్రతిష్టలను నందిగామ వ్యాప్తంగా ఇంపొందించారు. ఈ పోటీలలో కాకతీయ అపోలో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచారు. పద్య మంజరి విభాగంలో 9వ తరగతి విద్యార్థిని బి. జాహ్నవి అద్భుతమైన ఉచ్ఛారణతో పద్యాలు పలికి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే ప్రశ్నా కేళి విభాగంలో 10వ తరగతికి చెందిన వై. అలేఖ్య, 8వ తరగతికి చెందిన జె. చాణిక్య, 7వ తరగతికి చెందిన ఎస్. దుర్గాప్రసాద్ కూడిన జట్టు తమ ప్రతిభతో ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. వ్యాసరచన శిల్పం సీనియర్స్ విభాగంలో 9వ తరగతి విద్యార్థిని జి. సన తన రచనా శైలితో ఆకట్టుకుని ద్వితీయ స్థానాన్ని సాధించగా, జూనియర్స్ విభాగంలో 7వ తరగతి విద్యార్థిని కె. నిహారిక చక్కటి భావవ్యక్తీకరణతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇక వాక్పద విన్యాసం విభాగంలో 6వ తరగతి విద్యార్థిని వి. శర్వాణి అనర్గళమైన వక్తృత్వంతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోగా, శతక సాధన విభాగంలో 5వ తరగతి విద్యార్థిని టి. తుషార చిన్న వయసులోనే చక్కటి శతక పద్యాల ధారణతో తృతీయ స్థానాన్ని సాధించారు.

ఇదే పోటీలలో ఇతర అనుబంధ పాఠశాలల విద్యార్థులు కూడా తమ ప్రతిభను చాటుకున్నారు. ది క్లెవర్ నెస్ట్ స్కూల్ నుండి ఎస్. షణ్ముఖ శ్రీ సంహిత పద్యమంజరి విభాగంలో ద్వితీయ స్థానం సాధించగా, పి. రోచిర్మయి శతకసాధన విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే సీబీస్ కాకతీయ పాఠశాల నుండి



ప్రశ్నాకేళి విభాగంలో 10వ తరగతికి చెందిన త్రైలోక్య. బి, 8వ తరగతికి చెందిన రిషికేష్. బి, 7వ తరగతికి చెందిన సాయి తేజ. కె తృతీయ స్థానాన్ని సాధించి తమ ప్రతిభను చాటారు. మనం మాట్లాడే మాతృభాషను, తెలుగు జాతి గొప్పతనాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, తెలుగు భాషా వికాసానికి ఎంతగానో తోడ్పడుతున్న ఇటువంటి సత్కార్యక్రమాలను అభినందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 'తెలుగు భాషా సాంస్కృతిక సారథి చైతన్య దీపిక' సంస్థ నిర్వాహకులను ముందుగా అభినందించడం జరిగింది. పట్టణ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలలకు పేరు తెచ్చిన విద్యార్థులను, వారికి వెన్నెముకగా నిలిచి తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని కాకతీయ అపోలో విద్యా సంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్ భారతి, సీబీస్ డైరెక్టర్ కాపా కార్తికేయ సుష్మాంజని, ది క్లెవర్ నెస్ట్ స్కూల్ డైరెక్టర్ కాపా స్ఫూర్తి ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఇలాంటి పోటీలలో మరిన్ని విజయాలు సాధించి, భవిష్యత్తులో మాతృభాషను మరింత కీర్తించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం పారిజాతగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ఆదాయంలో భారీ పెరుగుదల !



### ఓపెన్ ఆక్షన్ ద్వారా రూ.7,72,000 ఆదాయం నమోదు -- పెరిగిన భక్తుల రద్దీయే కారణం

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 24:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని ప్రసిద్ధ గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన బహిరంగ వేలం పాటల ద్వారా ఆలయానికి భారీ ఆదాయం సమకూరింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ మనికల రాంబాబు పర్యవేక్షణలో, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, కొప్పుల నాగసురేంద్ర, అన్నప్రగడ వీరరాఘవరావు మరియు ఆలయ ఈఓ సమక్షంలో ఈ వేలం పాటలు నిర్వహించారు. తుని ప్రాంతానికి చెందిన సి. బాబ్జి గారు కొబ్బరి చెక్కలు పోగుచేసుకునే హక్కును రూ.5,86,000/- అత్యధిక పాట పాడి



దక్కించుకున్నారు. గతేడాది ఈ హక్కు కేవలం రూ.90,000/- మాత్రమే ఉండటం విశేషం. అలాగే జంగారెడ్డిగూడెంకు చెందిన పోలుబోయిన సత్యనారాయణ గారు ఒక సంవత్సరం కాలానికి షాపుల లీజు హక్కును రూ.1,86,000/- అత్యధిక పాటతో సొంతం చేసుకున్నారు. ఈ విధంగా షాపులు మరియు కొబ్బరి చెక్కల ద్వారా మొత్తం కలిపి ఈ ఏడాది దేవస్థానానికి రూ.7,72,000/- ఆదాయం చేకూరింది.?ఈ వేలం హక్కులు రెండు సంవత్సరాల కాలపరిమితితో కేటాయించబడ్డాయి. మొదటి సంవత్సరం ముగిసిన తరువాత, హెచ్చు పాటదారుల అంగీకారంతో రెండవ సంవత్సరానికి 10 శాతం పెంపుతో ఒప్పందం కొనసాగేలా నిబంధనలు ఖరారు చేశారు. గతేడాదితో పోలిస్తే షాపులు, కొబ్బరి చెక్కల ద్వారా గణనీయమైన ఆదాయం పెరిగిందని ఆలయ ఈఓ తెలిపారు. ఇటీవల కాలంలో ఆలయంలో ఏడు శనివారాలు గిరి ప్రదక్షిణలు, దీక్షలు స్వీకరించే భక్తుల సంఖ్య విపరీతంగా పెరగడం వల్లే ఆలయ ఆదాయం ఈ స్థాయిలో వృద్ధి చెందిందని ఆయన స్పష్టం చేశారు

# ఎస్ ఐ ఆర్ పై బి ఎల్ ఓ లతో సమావేసం నిర్వహించిన తహసిల్దార్..



దేవరకద్ర ఆగస్టు 24ప్రజా వీక్షణం

ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమం గురించి తహసిల్దార్ మహ్మద్ హర్షద్, దేవరకద్ర తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం బిఎల్ వో ల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఓటర్ లిస్ట్ కు సంబంధించి డ్రాఫ్ట్ రావడం జరిగింది అని అందులో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే నాయకులు అధికారులకు తెలపాలని ఆయన కోరారు. ఫైనల్ ఓటర్ లిస్ట్ జాబితా వచ్చేనెల 16 వరకు వస్తుందని ఆయన తెలిపారు. ఎన్నికల డి టి ఖాదర్, బిఎల్వోలు అధికారులు పాల్గొన్నారు.

# దిగివచ్చిన ప్రభుత్వం.. సమ్మె విరమణ..

**దేవరకద్ర ఆగస్టు 24 ప్రజావిక్షణం**

ఆటో డ్రైవర్ల మొదటి విడతా పోరాటంలో ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపింది. అణుగాను ఆటో సమ్మె విరమిస్తున్నట్లు జిల్లా నాయకులు రాము తెలిపారు. ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులంతా కూడా సోమవారం విలేకరులతో మాట్లాడారు. చర్చల సారాంశం ఏందంటే ప్రత్యేకమైన డిమాండ్ సంక్షేమ బోర్డు, దాని విషయంలో కార్మిక శాఖ, రవాణా శాఖ ఈ రెండు కలిసి తర్వాత ఆటో డ్రైవర్ల నుంచి శేషు వస్తది కాబట్టి ఆది కలుపుకొని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి కాబట్టి ఇవి రెండు కార్మిక శాఖ రవాణా శాఖ కూర్చొని డ్రాపింగ్ తయారుచేసి ముందుకు వెళ్లాలి కాబట్టి దీనికి సమయం పడుతుంది కాబట్టి వచ్చే నెల మొదటి వారంలో ఈ పని ప్రారంభిస్తామని,మిగతా డిమాండ్స్ 12000 కావచ్చు మిగతా డిమాండ్స్ అన్ని కూడా సానుకూలంగా స్పందించారు అవన్నీ కూడా చేస్తామని చెప్పారు కాబట్టి మనల్ని ప్రభుత్వం సమయం అడిగింది. కాబట్టి మనం వారికి సమయం ఇచ్చాము పోరాటాన్ని ఆపలేదు వాయిదా వేసుకున్నము మొదటి వా రంలో ప్రభుత్వము మన డిమాండ్స్ మొదలు పెడుతుంది. ఒకవేళ వాళ్ళు మోసం చేయాలని చూస్తే యుద్ధం మళ్లీ మొదలవుతుంది. ఈ కార్యక్రమంలో  కే రాము. ప్రధాన కార్యదర్శి జేఏసీ మహబూబ్ నగర్ జిల్లా కోట్ల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి... శ్రీ వీర గురు ఆటో యూనియన్ దేవరకద్ర మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# తడికలపూడిలో ముమ్మరంగా జ్వరాల నివారణ ప్రత్యేక సర్వే:

## మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్.ఏ. ప్రసాద్ తనిఖీ

**చింతలపూడి ఆగస్టు 24(ప్రజా వీక్షణం):**

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా చింతలపూడి మండలం తడికలపూడి గ్రామంలో సోమవారం ప్రత్యేక జ్వరాల సర్వేను ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీ గా అమలు చేసేందుకు చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్.ఏ. ప్రసాద్ స్వయంగా గ్రామంలో పర్యటించి, సర్వే టీమ్‌ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు దోమల వృద్ధి చెందే విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఇళ్లలోని నిల్వ నీటిలో ఉన్న దోమల లార్వాను (గుడ్లను) స్వయంగా ప్రజలకు చూపించి, అవి ఎంత ప్రమాదకరమైన రోగాలను వ్యాప్తి చేస్తాయో వివరించారు. ప్రజలందరూ ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి శుక్రవారాన్ని విధిగా 'డ్రై డే' (పొడి రోజు) గా పాటించాలని పిలుపునిచ్చారు. ఇళ్లలోనూ, పరిసర ప్రాంతాలలోనూ వర్షపు నీరు లేదా ఇతర నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఎన్.ఏ. ప్రసాద్ సూచించారు. ముఖ్యంగా ఫ్రిజ్‌ల కింద ఉండే ట్రేలు, ఎయిర్ కూలర్లు, పాత టైర్లు, పూలకుండీలు, పనికిరాని ప్లాస్టిక్ డబ్బాలు మరియు వ్యర్థ కంటైనర్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. గ్రామస్తులకు ఆరోగ్య భద్రతపై భరోసా ఇస్తూ.. ఎవరికైనా ఒళ్లు నొప్పులు, చలితో కూడిన జ్వరం లేదా



సాధారణ జ్వరం లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. తక్షణమే రక్త పరీక్షలు చేయించుకుని, క్వాలిఫైడ్ వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వాడాలని, తద్వారా జ్వరాలను సకాలం లో సమర్థవంతంగా నివారించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు కీలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సూపర్‌వైజర్ జయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి అరుణ, సబ్ యూనిట్ హెచ్‌ఏ కె. శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్లు ఎన్. సుమలత, శంకర్, అలాగే ఆశా కార్యకర్త ధనలక్ష్మి తదితరులు సర్వేలో చురుగ్గా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

# ప్రజావాణికి 12 దరఖాస్తులు..

**దేవరకద్ర,ఆగస్టు 24 ప్రజా విక్షణం**

దేవరకద్ర మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 12 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు ప్రజావాణిలో తమ ఫిర్యాదులను అధికారులకు సమర్పించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 10 దరఖాస్తులు, మున్సిపల్ కు సంబంధించి 2 పంచాయతీరాజ్ శాఖకు దరఖాస్తులు, పోలీస్ శాఖకు సంబంధించి దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తాహ సిల్దార్ మమ్మద్ హర్షద్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



# పాముకాటు మృతిపై ప్రభుత్వం స్పందించాలి ..





## గిరిజన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, గృహాలు మంజూరు చేయాలి

**టీ. నరసాపురం:ఆగష్టు 24(ప్రజా వీక్షణం)**

పాముకాటుతో మృతి చెందిన గంటా మంగయ్య కుటుంబానికి ప్రభుత్వపరంగా తక్షణ ఆర్థిక సాయం అందించాలని, అలాగే గిరిజనులందరికీ ప్రత్యేక ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలను మంజూరు చేయాలని కోరుతూ స్థానిక గిరిజనులు సోమవారం నాడు మండల కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. టీ. నరసాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కొరివి రామన్నపాలెం శివారు బొల్లిగట్టుపై రాజగోండ్ (షెడ్యూల్ ట్రైబ్) కులానికి చెందిన సుమారు 10 కుటుంబాలు పిల్లాపాపలతో చాలా సంవత్సరాలుగా పూరి గుడిసెలలో నివసిస్తూ వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నాయి. కనీసం అక్కడ విద్యుత్ సౌకర్యం, వీధి లైట్లు కూడా లేకపోవడంతో వారు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. గత పది రోజుల క్రితం పూరి గుడిసెలో నివసిస్తున్న తమ కుటుంబాలకు చెందిన 35 సంవత్సరాల వయసు గల గంటా మంగయ్య అనే వ్యక్తిని రక్తపింజర పాము కాటు వేయగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆగస్ట్ 18, 2026 న మృతి చెందాడు. మంగయ్యకు భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉండగా, ఆయన మృతితో ఆ కుటుంబం పూర్తిగా అనాథగా మారింది. ఈ నేపథ్యంలో సోమవారం నాడు మండల కార్యాలయంలో జరిగిన పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో తహసీల్దార్ టి. నాగరాజు కి, ఎంపీడీఓ వై.వి.ఆర్.వి. ప్రసాద్ కి గిరిజనులు వినతి పత్రం సమర్పించారు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం స్పందించి మంగయ్య కుటుంబానికి ఆర్థిక తోడ్పాటుతో పా టు పిల్లల చదువుకు తగు సహకా రం అందించాలని కోరారు. అలాగే, ఈ సంఘటనతో తాము అక్కడ నివసించా లంటే తీవ్ర భయాందోళనకు గురవుతు న్నామని, దయచేసి తమ రాజగోండ్ కుటుంబాలకు నివాస స్థలం కేటాయించి, ప్రభుత్వ పక్కా ఇళ్లు నిర్మించి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు తాత్కాలికంగానైనా గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేయా లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు ఎస్.డి. నాసర్ పాషా, కొరివి సత్యనారాయణ, పొదిల రామారావు, పింగుల మధు, కొరివి నాగేశ్వరరావు, మృతుని భార్య గంటా నాగమణి, గిరిజనులు గంటా దుర్గయ్య, చెక్కుల సాంబయ్య, నేర్పుల రాంబాబు, జక్కుల దుర్గయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం

## పంటల బీమాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ఎమ్మెల్యే బొల్లిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా వీక్షణం)**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొల్లిశెట్టి శ్రీనివాస్ సూచించారు. జిల్లా సహకార సంఘాల అధికారులు, గ్రామీణ సహకార సంఘాల చైర్మన్లు, కార్యదర్శులతో స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన సోమవారం సమావేశమై సంఘాల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే కేంద్రంగా సహకార సంఘాల కార్యకలాపాలు ఉండాలని సూచించారు. రైతులు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు పంటల బీమా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాలతో పంట నష్టపోయినప్పుడు రైతులకు బీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై రైతులకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చూడాలన్నారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా సహకార సంఘాలే వారికి అవసరమైన సేవలను అందించాలని చెప్పారు. సహకార సంఘాలకు అందుబాటులో ఉన్న కామన్ గుడ్ ఫండ్ నిధులను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించాలని ఎమ్మెల్యే సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. సహకార రంగం బలోపేతం అయితే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. అధికారులు, చైర్మన్లు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ సహకార సంఘాలపై రైతుల్లో నమ్మకం పెంచాలని సూచించారు. రైతు సంక్షేమం, సహకార రంగ అభివృద్ధి, గ్రామాల ప్రగతి లక్ష్యంగా పనిచేయాలని బొల్లిశెట్టి శ్రీనివాస్ కోరారు.



# రవాణా కార్మికుల సమ్మె విరమణ..

## ప్రభుత్వం హామీలకు అంగీకారం

**హైదరాబాద్, ఆగస్టు 24, (ప్రజా వీక్షణం):**

ఆటో, క్యాబ్, లారీ తదితర రవాణా కార్మికులు తలపెట్టిన సమ్మెను విరమించుకున్నట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ తెలిపారు. రవాణా కార్మిక సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి, పలు కీలక డిమాండ్లపై లిఖితపూర్వక హామీలు ఇవ్వడంతో సమ్మెను విరమించినట్లు వెల్లడించారు. ఆటో చార్జీల సవరణ, రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకునేందుకు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో సోమవారం రవాణా సంఘాల ప్రతినిధులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిజాముద్దీన్ మాట్లాడారు. ఆదివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులతో చర్చలు జరిపి, కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్చలే మార్గమని, కార్మికులకు నిరసన తెలిపే ప్రజాస్వామ్య హక్కు ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉన్నప్పుడు సంయమనం పాటించాలని సూచించారు. వివిధ రవాణా కార్మిక సంఘాలు మొత్తం 14 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచగా, వాటిలో సుమారు 10 అంశాలపై సమావేశం వివరాల్లో లిఖితపూర్వక హామీలు ఇచ్చినట్లు ఇంటక్ ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కార్మికుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఆటో మీటర్ చార్జీల సవరణ ప్రధాన డిమాండ్లలో ఒకటని నిజాముద్దీన్ తెలిపారు. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలు, వాహనాల కొనుగోలు, నిర్వహణ, బీమా, విడిభాగాలు, కార్మిక వ్యయాలు పెరిగినా ఏళ్లుగా ఆటో చార్జీలు సవరించలేదన్నారు. ఆటో చార్జీలను పరిశీలించి సిఫారసులు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ అంగీకరించారని తెలిపారు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలో అమల్లో ఉన్న చార్జీల విధానాలను కూడా పరిశీలించనున్నట్లు చెప్పారు. రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు అంశాన్ని 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చినట్లు నిజాముద్దీన్ తెలిపారు. రవాణా సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు ఈ అంశం ఇప్పటికే మంత్రివర్గంలో చర్చకు వచ్చిందని, అవసరమైన పరిపాలనా ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అలాగే కార్మిక సంఘాలు, కార్మిక శాఖ, యాప్ ఆధారిత రవాణా సంస్థల ప్రతినిధులతో త్రైపాక్షిక చర్చలు నిర్వహించి డ్రైవర్ల సమస్యలను పరిష్కరించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఓలా, ఉబర్, ర్యాపిడో, పోర్టర్ వంటి యాప్ ఆధారిత రవాణా సంస్థల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన కనీస బేస్ ఛార్జీలు, కిలోమీటర్, నిమిషం వారీగా చార్జీలను అమలు చేయాలని రవాణా సంఘాలు డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు, సరుకు రవాణాకు కేవలం వాణిజ్య రిజిస్ట్రేషన్ కలిగిన వాహనాలనే




అనుమతించాలని కోరారు. అర్హులైన ఆటో యజమానులకు వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవడానికి లేదా రీట్రోఫిట్టింగ్ చేసుకునేందుకు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు నిజాముద్దీన్ తెలిపారు. దీనివల్ల కాలుష్యం తగ్గడంతో పాటు, మార్పిడి ఖర్చును భరించలేని ఆటో డ్రైవర్లకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆర్టీసీ లేదా రాష్ట్ర ప్రభుత్వం భారీ సంఖ్యలో ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేసి చివరి మైలు రవాణా సేవల్లోకి తీసుకురానున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రైవేటు వాహనాలు, ఎలక్ట్రిక్‌గా మార్చిన వాహనాలను కూడా చివరి మైలు రవాణాకు వినియోగించుకోవచ్చని మంత్రి స్పష్టం చేసినట్లు తెలిపారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామన్న కాంగ్రెస్ మేనిఫెస్టో హామీని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. జీఓ నంబర్ 263కు సంబంధించిన డిమాండ్, దాని ఉపసంహరణ అంశంపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ప్రతిపాదిత సంక్షేమ బోర్డులో సరుకు రవాణా కార్మికులను కూడా చేర్చాలని లారీ అసోసియేషన్ ప్రతినిధి రాజేంద్రరెడ్డి కోరారు. రాష్ట్రంలో సుమారు 6.5 లక్షల సరుకు రవాణా వాహనాలు నడుస్తున్నాయని, ఈ రంగంపై పెద్ద సంఖ్యలో కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. 15 ఏళ్లు దాటిన వాణిజ్య వాహనాల ఫిట్‌నెస్ రెన్యూవల్ ఫీజుల అంశంలో ప్రభుత్వం ఇచ్చిన ఉపశమనానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ఫీజును సుమారు రూ.1,000 నుంచి రూ.30 వేలకు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర రవాణా మంత్రి జోక్యం చేసుకుని వాహనదారులకు ఉపశమనం కల్పించారని పేర్కొన్నారు. రవాణా కార్మికుల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవద్దని నిజాముద్దీన్ సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రవాణా సంఘాలు పలు సమస్యలపై ఆందోళనలు, న్యాయపోరాటాలు చేసినా స్పందన రాలేదని ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వం కార్మికులను చర్చలకు పిలిచి, హామీలను లిఖితపూర్వకంగా నమోదు చేసిందని తెలిపారు. రవాణా కార్మిక సంఘాలు ప్రభుత్వ హామీల అమలుకు కొంత సమయం ఇవ్వాలని నిజాముద్దీన్ కోరారు. కొన్ని డిమాండ్లకు మంత్రివర్గం, శాఖాపరమైన, పరిపాలనా ప్రక్రియలు అవసరమని తెలిపారు. హామీల అమలును సంఘాలు పర్యవేక్షిస్తూ ప్రభుత్వంతో చర్చలు కొనసాగించాలని సూచించారు. విలేకరుల సమావేశంలో ఆర్.డి. చంద్రశేఖర్‌రెడ్డి, మోహన్‌నాయక్, సయ్యద్ రౌఫ్, రాజేంద్రరెడ్డి, రుద్రాక్ష మల్లేష్, భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిట్టలవానిపాలెం రెవెన్యూ శాఖకు గూడు ఎప్పుడు

## సంవత్సరాలు మారుతున్నా.. పూర్తికాని నిర్మాణం

## నాయకులు మారినా.. తీరని రెవెన్యూ శాఖ కష్టాలు

## అసంపూర్తి భవనంతో అధికారులు,ప్రజలకు తప్పని ఇబ్బందులు

పిట్టలవానిపాలెం : ఆగష్టు 24 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండల ప్రజలకు రెవెన్యూ సేవలు అందించాల్సిన కీలకమైన రెవెన్యూ శాఖకు సొంత భవనం ఎప్పుడు అందుబాటులోకి వస్తుందన్న ప్రశ్నలు మండల ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. సంవత్సరాలు గడుస్తున్నా నూతన కార్యాలయ భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి .ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు.. ప్రజాప్రతినిధులు మారుతున్నారు.. కానీ రెవెన్యూ శాఖకు మాత్రం 'సొంత గూడు' కలగానే మిగిలిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భూములు, పంటలు, ధ్రువీకరణ పత్రాలు, రెవెన్యూ రికార్డులు వంటి అత్యంత కీలకమైన వ్యవహారాలను పర్యవేక్షించే శాఖకు సరైన వసతులతో కూడిన కార్యాలయం లేకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.నూతన భవనం నిర్మాణం ప్రారంభమై మధ్యలోనే నిలిచిపోవడం, పనులు పూర్తికాకపోవడంతో నిర్మాణ ప్రాంతం నిరుపయోగంగా మారడం పట్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "భవనం నిర్మాణం ఎందుకు నిలిచిపోయింది పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు నిధులు ఎక్కడ ఆగిపోయాయి? అసలు ఎప్పటికి పూర్తి చేస్తారు" అంటూ మండల ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు.

### ఏళ్లుగా ఇదే పరిస్థితి!

ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ కార్యాలయానికే సమస్యలు ఉం ఓడటం అధికార యంత్రాంగం



పనితీరుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది. కార్యాలయానికి వచ్చే ప్రజలు కూడా తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు సిబ్బందికి అవసరమైన స్థలం, రికార్డుల భద్రత, ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందించడం వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదుర య్యే పరిస్థితి నెలకొంది.ఇతర ప్రాంతా ల్లో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాలు పూర్తవుతున్న సమయంలో పిట్టలవానిపాలెంలో మాత్రం నిర్మాణం ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇటీవల ఇతర మండలాల్లో నూతన రెవెన్యూ కార్యాలయ భవనాల నిర్మాణాలు, ప్రారంభోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పిట్టలవానిపాలెం పరిస్థితి పై మరింత చర్చ జరుగుతోంది.

### అధికారుల దృష్టి ఎప్పుడు?

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పిట్టలవానిపాలెం రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. నిర్మాణం ఎందుకు నిలిచిపోయిందో సమగ్రంగా పరిశీలించి, అవసరమైన నిధులు కేటాయించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు."ప్రజలకు సేవలందించే రెవెన్యూ శాఖకు సొంత గూడు ఎప్పుడు?" అన్న ప్రశ్నకు ప్రభుత్వం,జిల్లా అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని మండల ప్రజలు అంటున్నారు.

# దమ్మపేటలో యార్లగడ్డ భాస్కరరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

## బి.ఆర్.ఎస్. నాయకులు సోయం వీరభద్రం పరామర్శ

దమ్మపేట ఆగష్టు 24(ప్రజా వీక్షణం)

అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం కేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు యార్లగడ్డ భాస్కరరావు సతీమణి యార్లగడ్డ కుమారి దశదినకర్మ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది.ఈ సంతాప కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్.) పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం స్వయంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ కుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కుకులకుంట సత్యనారాయణ, తంగేల్లముడి శివ, బెజవాడ రాము, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు యార్లగడ్డ బాబు, బి.ఆర్.ఎస్. యూత్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# కార్యాలయాల్లో ప్రతి ఉద్యోగి గౌరవానికి, భద్రతకు ప్రాధాన్యమివ్వాలి

## న్యాయవాది బిస్నా చంద్రన్

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా వీక్షణం)

కార్యాలయాల్లో ప్రతి ఉద్యోగి గౌరవానికి, భద్రతకు ప్రాధాన్యమివ్వాలని న్యాయవాది బిస్నా చంద్రన్ సూచించారు. ఏపీ నిట్ లోని ఉమెన్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై బోధన, బోధనేతర సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది బిస్నా చంద్రన్ మాట్లాడుతూ కార్యాలయాల్లో లైంగిక వేధింపులు మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, ఆరోగ్యకరమైన పని వాతావరణానికి విఘాతం కలిగిస్తాయని తెలిపారు.మహిళలు, ఉద్యోగులు తమకు ఎదురయ్యే వేధింపులపై మౌనం వహించకుండా చట్టపరంగా అందుబాటులో ఉన్న మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం కార్యాలయాల్లో సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం యాజమాన్యాల బాధ్యత అని తెలిపారు. వేధింపుల స్వభావం, ఫిర్యాదు చేసే విధానం, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన నిబంధనలపై సిబ్బందికి అవగాహన ఉండాలన్నారు. బాధితులు తమ సమస్యలను వెల్లడించేందుకు భయపడాల్సిన అవసరం లేదని, ఫిర్యాదుదారుల గోప్యతను కాపాడుతూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే వ్యవస్థలు ఉన్నాయని చెప్పారు. పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతి ఉద్యోగి చట్టంలోని నిబంధనలు, తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు.కార్యాలయాల్లో పరస్పరం గౌరవించుకోవడం, వృత్తిపరమైన ప్రవర్తనను పాటించడం ద్వారా ఆరోగ్యక రమైన పని వాతావరణాన్ని నిర్మించవచ్చుని బిస్నా చంద్రన్ వివరించారు. ఈ కార్యక్ర మానికి సమన్వయకర్తగా వ్యవహరించిన ఆచార్యులు డాక్టర్ ప్రత్యూష జయంతి మాట్లాడుతూ సిబ్బందిలో అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడ తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా బిస్నా చంద్రన్ బోధన, బోధనేతర సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ హిమబిందు, పలువురు అసోసియేట్ డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.




# ఈతేరులో ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా విచారణ

బాపట్ల : ఆగస్టు 24 ( ప్రజా వీక్షణం )

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా బాపట్ల మండలం ఈతేరు గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 8లో సోమవారం విచారణ నిర్వహించారు. తార్కిక వ్యత్యాసాలు, మ్యాపింగ్ కాని ఓటర్ల నమోదుకు సంబంధించి నోటీసులు అందుకున్న 139 కేసులను తహసీల్దార్ సలీమా పర్యవేక్షణలో విచారణకు స్వీకరించారు. నోటీసులు అందుకున్న వ్యక్తులు విచారణకు హాజరై తమ వివరణలతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించారు.అధికారులు సమర్పించిన పత్రాలను పరిశీలించి, ఎన్నికల రికార్డులతో వివరాలను సరిపోల్చి తదుపరి చర్యలు చేపట్టారు. ప్రతి కేసును విడివిడిగా పరిశీలిస్తూ, ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలు, మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రక్రియను కొనసాగించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటర్ల జాబితాలో స్థానం కల్పించడంతో పాటు జాబితా ఖచ్చితత్వం, పారదర్శకత, సంపూర్ణతను నిర్ధారించడమే విచారణ ఉద్దేశమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ మణికంఠ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారులు విధులను అంకితభావంతో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు.

బాపట్ల : ఆగష్టు 24 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ : వి.వినోద్ కుమార్ సోమవారం కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల యొక్క సమస్యలను వింటూ, వారి సమస్యలకు అక్కడికక్కడే పరిష్కరిస్తూ,మరికొన్నింటిని సంబంధిత అధికారులకు అందజేసి వాటికి పరిష్కార మార్గం చూపాలని ఆయన తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నాణ్యతతో పనిచేయాలని ఆయన చెప్పారు.అర్జీదారుని దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,అర్థం చేసుకొని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్జీదారునికి పరిష్కార మార్గం చూపాలన్నారు.సమస్య పరిష్కారములో అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.అర్జీ పునరావృతం కాకుండా చూడాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈరోజు మొత్తం 127 అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. గడిచిన వారంలో ప్రజా సమస్యల పరిష్కారంలో అత్యుత్తమ సేవలు అందించిన , చీరాల,దేవాంగపురి – 1, స్వర్ణ గ్రామంలో సంక్షేమ మరియు విద్యా సహాయకురాలిగా పనిచేస్తున్న కులకల సౌందర్య ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఘనంగా సత్కరించి, శాలువ కప్పి జ్ఞాపికను అందజేసి అభినందించారు. అర్జీల పరిష్కారంలో సౌందర్య ఏ విధమైన చర్యలు తీసుకున్నారో, వాటి గురించి కలెక్టర్ సౌందర్యను ప్రశ్నించారు.సౌందర్య సమస్యల పరిష్కారంలో తీసుకున్న చర్యలను కలెక్టర్ కు వివరించారు.ఆమె యొక్క స్ఫూర్తితో జిల్లా అధికారులందరూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో నిర్వహిస్తున్న సంక్షిప్త ఓటర్ సవరణ జాబితా ప్రక్రియ, పంచాయితీ, జడ్పిటిసి మరియు ఎంపీటీసీ, పురపాలక సంఘ ఎన్నికల ప్రక్రియ పై సంబంధిత మండల స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా సమీక్షించారు.ఎస్ ఐ ఆర్ కు సంబంధించి నోటీసులు జారీలో పెండింగ్ వివరాలపై మండలాల వారీగా సంబంధిత అధికారులను ఆయన ఆరా తీశారు. బాపట్ల మండలంలో ఇప్పటికీ చాలామంది బిఎల్వోలు హియరింగ్ ప్రక్రియ మొదలు పెట్టలేదని ఆయన చెప్పారు.ఇందుగల కారణాలపై ఆయన బాపట్ల ఆర్డిఓ ను ఆరా తీశారు.ఏ ఈ ఆర్ ఓ వారీగా ఆయన హియరింగ్ నిర్వహణపై ఆరా తీశారు. ప్రణాళిక ప్రకారం రోజుకు 250 మందిని హియరింగ్ నిర్వహించి వాటిని పూర్తి చేయాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల్లో నిర్వహించే ఎన్నికల



విధులపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించి ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కార్యాలయంలో ఫైళ్ల తొలగింపు పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి అధికారులకు తెలిపారు. ఫైళ్ల తొలగింపులో బాగా చేసిన అధికారులను ఆయన అభినందించారు. బాగా చేయని వారిని అందుగల కారణాలపై ఆయన ఆరా తీశారు. అధికారులు వారి కార్యాలయ స్థాయిలోని ఫైళ్ల తొలగింపు మాత్రమే చేస్తున్నారని, జిల్లాలో వారి పరిధిలోని ఇతర కార్యాలయాలలో ఫైళ్ల తొలగింపు సరిగా నిర్వహించడం లేదని ఆయన అన్నారు. ప్రతివారం ఒకరోజు జిల్లా అధికారుల కార్యాలయాలను తనిఖీ నిర్వహించి వారి కార్యాలయ పనితీరును పరిశీలన చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. సెప్టెంబర్ మూడవ తేదీన మెప్మా మరియు బాపట్ల పురపాలక సంఘ ఆధ్వర్యంలో లోన్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి తెలిపారు. ఈ సందర్భంగా లోన్ మేళ గోడ ప్రతులను ఆయన విడుదల చేశారు. అర్హులైన వారందరికీ లోన్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి వివిధ ప్రతిభావంతుల సమస్యలను ఆలకించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారుల లవన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఇతర జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు,అన్ని మండల స్థాయి అధికారులు,ఏ ఈ ఆర్ వో లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకలకు పశు బీమా చేయించుకోవాలి

## మండల పశువైద్యాధికారి విజయ్‌కుమార్

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా వీక్షణం)

గొర్రెలు, మేకల పెంపకందారులు ప్రభుత్వం అందిస్తున్న పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డా.టి.వి.విజయ్‌కుమార్ సూచించారు. తాడేపల్లిగూడెం మండలంలోని వెంకటరామన్నగూడెంలో గొర్రెలు, మేకల పెంపకందారులకు ఆయన అధ్యక్షతన సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు పశు బీమా చేయించుకోవడం ద్వారా అనుకోని నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.. రూ.6 వేల బీమా మొత్తానికి రూ.180 ప్రీమియం చెల్లించాల్సి ఉండగా, ఇందులో 85 శాతం అంటే రూ.153ను ప్రభుత్వం రైతుల తరఫున భరిస్తుందని తెలిపారు.రైతు తన వాటాగా కేవలం 15 శాతం అంటే రూ.27 చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు.గొర్రెలు, మేకలకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. నత్తల నివారణ మందు వినియోగం, దాని ఆవశ్యకతపై పెంపకందారులకు వివరించారు. అనంతరం నత్తల నివారణ మందును పంపిణీ చేశారు. పెంపకందారుల సందేహాలను నివృత్తి చేశారు. పశుసంవర్ధక సహాయకురాలు ఆదిలక్ష్మి, గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

## ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడి కుటుంబానికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

బాపట్ల : ఆగష్టు 24 ( ప్రజా వీక్షణం )

2025 అక్టోబర్ 12వ తేదీన కొక్కిలిగడ్డ నాగరాజు అనే వ్యక్తి కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు పడవలో కాలుజారి సముద్ర పాయలో పడిపోయి మృతి చెందారు.అయితే ప్రభుత్వం నుంచి ఆయన కుటుంబానికి రావాల్సిన నష్టపరిహారం ఇప్పటివరకు అందకపోవడంతో,నాగరాజు భార్య పాప ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీ జీ ఆర్ ఎస్ )లో అర్జీ సమర్పించారు.ఈ విషయంపై బాపట్ల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ ని పిలిపించి,ప్రభుత్వం నుంచి నాగరాజు కుటుంబానికి రావాల్సిన నష్టపరిహారం త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాలో జమ అయ్యే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .బాధిత కుటుంబం సమస్యను సానుకూలంగా పరిగణించి, వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించినందుకు జై భీమ్ రావ్ భారత పార్టీ తరఫున బాపట్ల జిల్లా కలెక్టర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జై భీమ్ రావ్ భారత పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య అన్నారు.



## బాపట్ల మునిసిపల్ చైర్మన్ ఎస్.టీ లకు కేటాయించాలి : తిరువీధుల శంకర ప్రసాద్

బాపట్ల : ఆగష్టు 24 ( ప్రజా వీక్షణం )

సోమవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి.జి.ఆర్. ఎస్. ) కార్యక్రమం లో జాతీయ యానాది హక్కుల నాయకుల పోరాట పోరాట సమితి అధ్యక్షులు,రాష్ట్ర టీడీపీ నాయకులు,తిరువీధుల శంకర ప్రసాద్ బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ : వి. వినోద్ కుమార్ కి,ఇంచార్జ్ డి. ర్. ఓ. లవన్న కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.....గతంలో తిరుపతి,కాళహస్తి, నెల్లూరు, కావలి,చీరాల,పొన్నూరు, ప్రస్తుతం బాపట్ల జిల్లాలోని రేపల్లె మున్సిపాలిటీ ఎస్టీ రిజర్వేషన్ అయినవి,కానీ ఇప్పటివరకు బాపట్ల మున్సిపాలిటీ చైర్మన్ రాష్ట్ర రోస్టర్ ప్రకారం ఈ సీటు ఎస్టి కాలేదు,కావున ఇప్పటికైనా బాపట్ల మున్సిపాలిటీనీ రాబోయే మున్సిపల్ ఎలక్షన్ లో బాపట్ల మున్సిపాలిటీ చైర్మన్ ను ఎస్టీలకు రిజర్వేషన్ ప్రకారం కేటాయించాలని, అదేవిధంగా 34 వార్డులో ఒక వార్డు మాత్రమే ఎస్టీ జనరల్ అయినది కావున మాకు రావాల్సిన రిజర్వేషన్ ప్రకారం ఎస్టి మహిళ కౌన్సిలర్ సీటును కూడా బాపట్ల కేటాయించాలని అదేవిధంగా ప్రభుత్వానికి నివేదికను బాపట్ల మున్సిపల్ చైర్మన్,ఎస్టి లకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని అదే విధంగాఇంచార్జ్ డి.ఆర్.ఓ. కి తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం చేస్తామని తెలియజేశారు.



## తెలంగాణ ఉద్యమకారుని సేవలు మరువలేనివి..

### బెల్లం నాగన్న విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే..

దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా వి క్షణం

తెలంగాణ ఉద్యమంలో బెల్లం నాగన్న చేసిన సేవలు మరువలేనివ ని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో తెలంగాణ విమోచన ఉద్యమకారుడు బెల్లం నాగన్న, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన ఉద్యమంలో బెల్లం నాగన్న, చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వీరుల త్యాగాలను స్మరించుకుందాం... వారి పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేరూరు లిఫ్ట్ పనులను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు..

దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా వీక్షణం

నియోజకవర్గ పరిధిలోని కౌ కుంట్ల మండల పరిధిలో పేరూరు లిప్టు ఇరిగేషన్ పనులు ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు మరియు డి ఈ మరియు కాంట్రాక్టర్ కాంగ్రెస్ నాయకులు సోమవారం పరిశీలించారు. త్వరలోనే లిఫ్ట్ పనులు ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## దేవస్థానంలో భక్తులకు అన్నదానం..

దేవరకద్ర ఆగస్టు 24 ప్రజావిక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరపయ్య స్వామి దేవస్థానంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసంలో రెండవ సోమవారం సందర్భంగా గ్రామానికి చెందిన కురువ లక్ష్మమ్మకుమారుడు కురువ శీను నాగ లత దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వారము భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వస్తున్నది అని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సిబ్బంది వారు పాల్గొన్నారు.



## ఒడిశా భక్తుల బోల్‌భూమ్ యాత్రలో జె.కె. శేఖర్ యాదవ్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24, (ప్రజా వీక్షణం):

ఒడిశా భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోల్‌భూమ్ (ఓం నమఃశివాయ) ర్యాలీలో బీజేపీ ఓబీసీ మోర్చా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు జె.కె. శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రింగ్ బస్తీ, శ్రీనివాస్‌నగర్, సంజయ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో ఈ యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా జె.కె. శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో చేపట్టిన బోల్‌భూమ్ యాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. యాత్ర సందర్భంగా వర్షాలు కురిసి భక్తులకు అనుకూల వాతావరణం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించగా, వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిపించారని పేర్కొన్నారు. ఇందుకు వరుణదేవుడికి కృతజ్ఞతలు తెలిపారు.ఒడిశా నుంచి వచ్చిన భక్తులు, కుత్బుల్లాపూర్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రవి నాయక్, సంజయ్ సింగ్, సైదులు, దీపక్, ధర్మేందర్‌తో పాటు ఒడిశాకు చెందిన మహిళలు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సారంపల్లి మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం: హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 24, (ప్రజా వీక్షణం) :

కమ్యూనిస్టు ఉద్యమంలో సీనియర్ నాయకుడిగా, రైతు సమస్యలపై నిరంతర ం పోరాడిన రైతు సంఘం నాయకుడిగా సారంపల్లి మల్లారెడ్డి చేసిన సేవలు చిరస్మ రణీయమని బీఆర్ఎస్ శాసనసభాప క్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. మల్లారె డ్డి మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.రైతుల హక్కులు, సంక్షేమం కోసం మల్లారెడ్డి జీవితాంతం సాగించిన పోరాటం స్ఫూర్తి దాయక మని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజా ఉద్యమా ల్లో ఆయన పోషించిన కీలక పాత్రను ఎప్పటికీ గుర్తుంచు కుంటామని తెలిపారు .మల్లారెడ్డి మృతి రైతాంగ ఉద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని హరీశ్‌రావు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, సహచరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## పద్మానగర్ ఫేజ్--1 నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24, (ప్రజా వీక్షణం):

జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్--1 కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. సోమవారం కాలనీలో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి నీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ మాధవిని కలిసి సమస్యను వివరించారు. పద్మానగర్ ఫేజ్--1లో నీటి సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.తాత్కాలిక చర్యలతో సమస్యను పరిష్కరించకుండా, భవిష్యత్తులోనూ నీటి కొరత తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కూన శ్రీశైలం గౌడ్ జలమండలి అధికారులను కోరారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపినందుకు కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, డివిజన్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం రాజేందర్ రెడ్డి, దుర్గారావు, కాలనీవాసులు ముత్యాలు, శివ నాగిరెడ్డి, మోహన్ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, వేణు, సత్యం, సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సంకట విమోచన వీరాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం

### వార్షికోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24, (ప్రజా వీక్షణం):

జీడిమెట్ల 132వ డివిజన్ వెంకటేశ్వర కాలనీ వెస్ట్‌లోని శ్రీ సంకట విమోచన వీరాంజనేయ స్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ వీరారెడ్డి నరేందర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ సంకట విమోచన వీరాంజనేయ స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు.వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోకల నాగేష్ రెడ్డి, ఎల్లాగౌడ్, రాముడు యాదవ్, కాలనీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ సతీష్ చక్రవర్తి, వెంకట్ రెడ్డి, నారాయణ, సతీష్, కోటి తదితరులతో పాటు కాలనీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య గొంతుకలను అణచివేయలేరు:...

### కారుమూరి నాగేశ్వరరావు అక్రమ అరెస్ట్‌పై బత్తుల రామారావు తీవ్ర నిరసన

పెనుగంచిప్రోలు (ప్రజా వీక్షణం) - ఆగస్టు 24:

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవ ర్గం పెనుగంచిప్రోలు గ్రామంలో రాజకీ య ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టాల ని చూస్తే అది ఎన్నటికీ సాధ్యం కాదని వైసీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పల్నాడు జిల్లా బీసీ విభాగం పరిశీలకులు బత్తుల రామారావు స్పష్టం చేశారు. మాజీ మంత్రివర్యులు, ప్రముఖ బీసీ నేత కారుమూరి నాగేశ్వరరా వు అక్రమ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా బత్తుల రామారావు మాట్లాడుతూ... కారుమూరి నాగేశ్వరరావుపై ఏవైనా ఆరోపణలు ఉంటే చట్టప్రకారం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలి గానీ, ఆరోపణలు రుజువు కాకముందే ఒక ప్రజాప్రతినిధిని దోషిగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమని ఆక్షేపించారు. ప్రభుత్వం అధికార బలంతో రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండా, చట్టాన్ని అందరికీ సమానంగా వర్తింపజేయాలని ఆయన హితవు పలికారు. ప్రతిపక్ష నాయకులపై వేధింపులు, అక్రమ కేసులు మరియు అరెస్టులతో ప్రజాస్వామ్య గొంతుకలను ఎప్పటికీ అణచివేయలేరని తేల్చిచెప్పారు. కష్టకాలంలో కారుమూరి నాగేశ్వరరావుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు అండగా నిలుస్తారని ఆయన భరోసా కల్పించారు.



# యువతులను మోసం, బెదిరింపులు,బ్లాక్‌మెయిల్, బలవంతపు మతమార్పిడులపై కఠిన చర్యలు తీసుకోవాలి





## బీజేపీ జనతా వారధి ఆధ్వర్యంలో డీఎస్పీ,సీఐ లకు వినతి పత్రం అందజేసిన తాడివలస

చీరాల : ఆగష్టు 24 ( ప్రజా వీక్షణం )

యువతులను మోసం చేయడం, బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేయడం, వేధింపులకు గురిచేయడం, బలవంత పు మతమార్పిడికి ఒత్తిడి చేయడం వంటి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ చీరాల డివిజన్ జనతా వారిధి కన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు చీరాల డీఎస్పీ కార్యాలయం, కొత్తపేట, అలాగే ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ, చీరాల రూరల్ సీఐలకు వినతిపత్రాలు అందజేశారు. డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు శ్రీ మువ్వల వెంకట రమణారావు గారు, బాపట్ల జిల్లా బీజేపీ జనతా వారధి కన్వీనర్ శ్రీ కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు గారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, మహిళలు మరియు యువతుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎవరైనా మోసం, బెదిరింపు, బ్లాక్‌మెయిల్ లేదా ఇతర అక్రమ చర్యలకు పాల్పడితే బాధితులు భయపడకుండా పోలీసులను ఆశ్రయించేలా భరోసా కల్పించాలని కోరారు. బాధిత కుటుంబాలకు పోలీసుల నుంచి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న "జనతా వారధి" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు, ఆకాంక్షలను ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా ఈ వినతిపత్రాలు సమర్పించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడివలస దేవరాజు,దామిశెట్టి శ్రీనివాస్ గుప్తా, పోతుల ప్రకాష్ , క్షత్రియ సుహాసిని, షాహిద బేగ్ ,గొల్లప్రోలు కాళికా,గోలి మల్లికార్జునుడు,తడవర్తి చంద్ర,తడవర్తి రఘు,రావు జగదీష్,కాకుమాను సుబ్బారావు,చిప్పల శ్రీను , అవ్వరు హనుప్రసాద్ ,చిట్టిబాబు,కోకి ఏడుకొండలు ,మేడికొండ భరణి రావు,చీరాల ,పర్చూరు నియోజకవర్గ బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వృద్ధుల సేవే ......దైవసేవ

## సీనియర్ జర్నలిస్ట్ సుందర్నీడి లక్ష్మయ్య

తాడేపల్లిగూడెం ప్రతినిధి, ఆగస్టు 24 (ప్రజా వీక్షణం)

వృద్ధులకు సేవ చేయడం భగవంతుడికి సేవ చేయడమేనని సీనియర్ జర్నలిస్ట్ సుందర్నీడి లక్ష్మయ్య అన్నారు. తన 69వ జన్మదిన వేడుకలను తాడేపల్లిగూడెం మండలంలోని పడాల వృద్ధాశ్రమంలోని వృద్ధుల సమక్షంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య వృద్ధులను ఎంతో ప్రేమగా, ఆప్యాయతగా, ఆత్మీయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవటంతో పాటు వృద్ధుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లీదండ్రులు జీవిత చరమాంకంలో ఉంటే వారిని ఆదరించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందన్నారు. ఆస్తుల పంపకాల్లో ముందుండే కొందరు.. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. కుటుంబాలకు దూరమై వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్న వారిని సైతం సొంత కుటుంబసభ్యులుగా ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. వృద్ధుల సమక్షంలో తన పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. వృద్ధుల ప్రేమ, ఆశీర్వాదాలు తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. వృద్ధులకు సేవ చేయడం భగవంతుడికి సేవ చేయడంతో సమానమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవిస్తూ, వీలైనంతగా వారి సంక్షేమానికి తోడ్పడాలని సూచించారు. స్థానిక కొండయ్య చెరువు వద్దనున్న చిల్డ్రన్స్ హోమ్ లోని స్కూలు పిల్లలకు భోజనాలు,,బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య కుటుంబ సభ్యులతో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు..



# వెంకటాయపల్లిలో జోరుగా ఫిల్టర్ ఇసుక రవాణా..

## నాలుగు ట్రాక్టర్లు రెండు జెసిబి లు పట్టివేత..

దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా వీక్షణం

మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామ శివారులో గ్రామాని కి చెందినకొందరు వ్యక్తులు అక్రమంగా ఫిల్టర్ ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. సోమవారం ఉదయము ఫిల్టర్ ఇసుకను ఇతర గ్రామాలకు అక్రమంగా రవాణాచేస్తున్నారని రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి స్థానిక తహసీల్దార్ మమ్మద్ హర్షద్, జి పి ఓ లు రెవెన్యూ సిబ్బంది వారు నాలుగు ట్రాక్టర్లను రెండు జెసిబిలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ప్రతిరోజు ఆ గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా ఫిల్టర్ ఇసుక రవాణాను తయారుచేసి టిప్పర్ ద్వారా ట్రాక్టర్ ద్వారా ఇతర గ్రామాలకు తరలిస్తూ యజమానులు లాభాల బాటలో ఉంటున్నారు. ఇకముందు కూడా అనుమతి లేనిదే అక్రమ ఇసుక రవాణా చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాహ సిల్దార్ హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా చేయడంలో ఆ గ్రామంలో కొందరు చీకటి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని దాని వలన వ్యవసాయ బోర్లు కూడా పనిచేయడం లేదని రైతులు అంటున్నారు. అక్రమ ఇసుక రవాణా పై అధికారులు ఉక్కు పాదం మోపాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# ప్రతి దళితవాడకు రెండు ఎకరాలు స్మశాన స్థలం కేటాయించాలి

## అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలి

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ న్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి రమాదేవి డిమాండ్

## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

బాపట్ల : ఆగష్టు 24 ( ప్రజా వీక్షణం )



రాష్ట్ర వ్యాప్తంగా దళితవాడలో సమస్యల పరిష్కారం కోసం సామాజిక శంఖారావంలో బాపట్లలో వ్యవసాయ కార్మిక సంఘం,కెవిపిఎస్ సంఘాలు ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.రమాదేవి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా దళితులు అనేక సామాజిక సమస్యలు ఎదుర్కొంటున్నారు,ప్రభుత్వాలకు దళితులు సమస్యలు పరిష్కరించాలని చిత్తశుద్ధి లేదు, కనీసం త్రాగటానికి మంచి నీళ్లు ఇవ్వలేకపోవడం,మనిషి చనిపోతే పాతి పెట్టడానికి గౌరవప్రదమైన అంత్యక్రియల కోసం ఉన్న జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళిత గ్రామానికి రెండు ఎకరాలు స్మశాన స్థలం కేటాయించాలి ఆ రకమైనటు వంటి ప్రణాళికే లేదని,ఉన్న స్మశానస్థలాలకు కూడా దారి, కాంపౌండ్ వాల్స్ లేకపోవడం లాంటి సమస్యలు ఉన్నాయి,బాపట్ల జిల్లాల్లో అనేక సంవత్సరాల నుండి దళితులు సాగు చేసుకుంటున్నా సొసైటీ పోరం బోకు,లంక భూములకు పట్టాలు ఇవ్వాలి. తక్షణం ఆన్లైన్ లేని దళితులు సాగు చేస్తున్న భూములకు ఎరువు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు,రాష్ట్రంలో తెలుగుదేశం,వైసీపీ ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వి బి జి రామ్ ఉపాధి హామీ పథకానికి మద్దతు ఇవ్వడంతో నేడు రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు చేసినా పని డబ్బులు మూడు వారాలు పాటు బకాయి ఉన్నాయని,దళితులు చాలామంది గతంలో నిర్మించుకున్న ఇళ్ళు స్లాబ్స్ పాడైపోయి కారిపోతున్నవి వాటి మరమ్మతులకు లక్ష రూపాయలు కేటాయించాలి, ఎన్నికల అప్పుడు మాత్రమే దళితవాడలో పర్యటించే ప్రధాన పార్టీలు నాయకులు ఇప్పుడు నీతులు బోధిస్తున్నారు,మేము డబ్బులు ఇచ్చినా డబ్బులు తీసుకుని ఓట్లు వేయొద్దు అంటూ సాక్షాత్తు చంద్రబాబు గారే ప్రకటించటం ప్రజాస్వామ్యానికి తూట్లు అని అన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. గంగయ్య మాట్లాడుతూ..... బాపట్ల జిల్లా దళితులు అత్యధికమంది వ్యవసాయ కార్మికులుగా,అసంఘటిత రంగంలో కార్మికులుగా నివసిస్తున్నారు ,అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు పరిష్కరించకుండా ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే మన ప్రభుత్వం వస్తే మీ దళిత గ్రామానికి స్మశాన స్థలం కొనిస్తాము,మంచినీటి సదుపాయం కల్పిస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారు. దళిత గ్రామంలో ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయడం ద్వారా డ్రైనేజీలు సిమెంట్ రోడ్లు లాంటివి అభివృద్ధి చేయవచ్చు కానీ ప్రభుత్వాలు మాటలతో తప్ప దళిత గ్రామాలు అభివృద్ధికి పూనుకోవటం లేదని ఈ సమస్యలుపై దశలు వారి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. .......ఈ ధర్నాలో కెవిపిఎస్,వ్యవసాయ కార్మిక సంఘం,,సిఐటియు నాయకులు జయరాజు ,ఎన్.బాబురావు, సిహెచ్. మణిలాల్,పి కొండయ్య, బి అగస్టిన్ ,కే.శరత్ బాబు,ఎం.కిరణ్, పి.మనోజ్, బి సుబ్బారావు,ఏం.వసంతరావు, పి శ్రీనివాసరావు, నాగేశ్వరావు, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన రజని

బాపట్ల : ఆగష్టు 24 ( ప్రజా వీక్షణం )

సోమవారం బాపట్ల పట్టణంలోని ఉన్న కన్యకాపరమేశ్వరి మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమం ఏర్పాటుచేసి విద్యార్థులకు అందరికి పెన్స్ అందచేసి ప్రతిభవంతులైన విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్ అందచేశారు. అక్కడ వర్క్ చేస్తున్న దంపతులకు నూతన వస్త్రములు అందచేశారు. అలాగే రజని విద్యార్థులను ఉద్దేశించి బాగా చదువుకోవాలని,పెద్దలను గౌరవించాలని,సేవా దృక్పదం అలవరచుకోవాలని తెలియచేశారు.




# ఫిల్టర్ ఇసుకపై రెవెన్యూ పోలీసుల పంజా...





## నాలుగు ట్రాక్టర్లు, రెండు జెసిబి లను పట్టుకొని కేసు నమోదు ...

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం...

## తాహసిల్దార్ హర్షద్..

దేవరకద్ర, ఆగస్టు 24 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల పరిధిలోని వెంకటయ్య పల్లి గ్రామ పరిధిలో అక్రమంగా ఫిల్టర్ ఇసుక తరలిస్తున్నార న్న సమాచారంతో తాహసిల్దార్ హర్షద్, పోలీస్ అధికారులు సంయుక్త ంగా ఆకస్మికంగా సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఫిల్టర్ ఇసుక తరలిస్తున్న వెంకటాయపల్లి గ్రామానికి చెందిన నాలుగు ట్రాక్టర్లు, రెండు జెసిబి లను అధికారులు పట్టుకున్నారు. వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తాసిల్దార్ హర్షద్, హెడ్ కానిస్టేబుల్ శివ శరణయ్య తెలిపారు. అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అక్రమంగా ఫిల్టర్స్ ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారిపై ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణా పై రెవిన్యూ పోలీస్ అధికారులు నిరంతరం నిఘా ఉంచుతామని, ఎక్కడైనా అక్రమాలకు పాల్పడితే వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ హర్షద్, పోలీస్ అధికారులు తెలిపారు. తాహసిల్దార్ వెంబడి, జిపిఓలు గద్దెగూడెం, వెంకటాయపల్లి జిపిఓ అబ్దుల్ ఖాదర్, దేవరకద్ర జిపిఓ రాజు, పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై బి ఆర్ ఎస్ సమరభేరి:







## గ్రూప్ రాజకీయాలకు చెక్ పెడుతూ మెచ్చా నాగేశ్వరరావు విస్తృత పర్యటన

అన్నపురెడ్డిపల్లి:ఆగష్టు 24(ప్రజా వీక్షణం)

అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సోమవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటూ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో సమావేశమైన ఆయన, అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మర్రిగూడెం గ్రామంలో వీరబోయిన వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి ప్రజల సమస్యలను, కార్యకర్తల స్థితిగతులను తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుతూ అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఆయన, గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టి పార్టీ ప్రయోజనాలే అజెండాగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఇదే పర్యటనలో భాగంగా పలువురు దివంగత నేతలు మరియు కుటుంబాల ను పరామర్శించి నివాళులర్పించారు. మర్రిగూడెంలో ఇటీవల స్వర్గస్థులైన మాజీ సర్పంచ్ సడియం బుజ్జి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, మండల కేంద్రంలో పెద్దగొండ్ల సీతారాములు దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. పెంట్లం గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇనుపనూరి సంతోష్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీని మరింత బలపడటమే తన లక్ష్యమని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని భరోసా ఇచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం పోటీపడకుండా పార్టీ కోసం కష్టపడే ప్రతి సైనికుడిని తప్పక గుర్తిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, 1000 రోజులు కావస్తున్నా హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజులపాటు కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బాకీ కార్డులతో గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, పెంట్లం సర్పంచ్ కారం శివ, పెద్ద లక్ష్మణ్ రావు, మాజీ ఎంపీటీసీ కృష్ణ రెడ్డి, పెద్దగొండ్ల పుల్లారావు, చల్లా రాంబాబు, ఇటుకల సత్యం, పర్స మాధవరావు, పానుగంటి రాఘవులు, కొండేటి నరసింహం, హరి బాబు, శ్యాం కుమార్, పర్స వెంకట నాగేశ్వరరావు, అచ్చిన రామకృష్ణ, యధాల జమాలయ్య, లకవత్ వెంకటేశ్వర్లు, పాండ్య చెన్నారావు, మడి సూర్యం, గాజుల రాంబాబు, భనోత్ వెంకన్న, వాడేపల్లి వెంకటేశ్వర్లు, సిరికొండ సుధాకర్, విరబోయిన అప్పారావు, మిరియాల కృష్ణ, వాడే రాంబాబు, తాటి సూర్యం, బాలాజీ, కృష్ణ, వేణు, హరి కృష్ణ, పుచ్చకల్ల ప్రసాద్, మిరియాల గోపి, సోమనాద్రి, తేజవత్ వసరం, వజ్రాల గోపి, చెన్నగారపు వెంకటేశ్వర్లు, చెగురి బీరయ్య, మల్లేష్, భూపతి నరసింహారావు, బోలె కృష్ణయ్య, సవలం ప్రకాశ్, తేజవత్ శివ, దారవత్ బలరాం, కాసాని శ్రీను, నాగబాబు, తాటి రామచంద్ర రావు, ఒగ్గు నాగేశ్వరరావు, ఇనుపనూరి విషాక్ తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు..

దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా విక్షణం



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక 6వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు సోమవారము మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, నూతన కరెంట్ స్తంభాలను వేయించారు. విద్యుత్ సమస్య పరిష్కారం కోసము ఈ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ గోపి మాధవి బాలరాజు, గోపి రామస్వామి, బంగి రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుగా మారిన ఎమ్మెల్యే .......

### ట్రాక్టర్ ఎక్కి స్వయంగా పొలం దున్నిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

పోలవరం,ఆగష్టు 24(ప్రజా వీక్షణం)

ప్రజా ప్రతినిధిగా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూనే, మరోవైపు తన వేళ్లను మట్టికి తాకించి అసలుసలైన రైతు బిడ్డగా నిలిచారు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. సోమవారం నాడు ఆయన తన వ్యవసాయ క్షేత్రంలో పూర్తిగా ఒక రైతుగా మారిపోయారు. కేవలం అధికారుల సమీక్షలు, కార్యాలయాలకే పరిమితం కాకుండా, స్వయంగా ట్రాక్టర్ ఎక్కి పొలాన్ని దున్ని అందరినీ ఆశ్చర్యపరిచారు.వ్యవసాయంపై తనకున్న మమకారాన్ని, అన్నదాతల పట్ల ఉన్న గౌరవాన్ని ఆయన ఈ రూపంలో మరోసారి చాటుకున్నారు. ట్రాక్టర్ స్టీరింగ్ పట్టుకుని ఆయన పొలం దున్నుతున్న దృశ్యాలు స్థానిక రైతుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి.అలాగే వ్యవసాయ పనుల్లో ఎదురయ్యే సవాళ్లు, పెట్టుబడి కష్టాలు తనకు ప్రత్యక్షంగా తెలుసని ఎమ్మెల్యే బాలరాజు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రైతు కష్టం పూర్తిగా తెలిసినవారే వారి నిజమైన సమస్యలను అర్థం చేసుకోగలరని, అన్నదాతకు అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యతని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం, వ్యవసాయ అభివృద్ధి కోసం అందిస్తున్న వివిధ పథకాలను మరియు సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.పొలంలో ఎమ్మెల్యే స్వయంగా శ్రమించడం చూసిన చుట్టుపక్కల రైతులు, స్థానిక ప్రజలు ఆయన సాదాసీదా తనానికీ, రైతు పట్ల ఆయన చూపిన ప్రేమకూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# జీలుగుమిల్లి పీహెచ్‌సీలో నేడు మెగా మెడికల్ క్యాంప్:....

## మహిళల ఆరోగ్యమే ధ్యేయంగా ప్రత్యేక వైద్య శిబిరం

జీలుగుమిల్లి ఆగష్టు 25(ప్రజా వీక్షణం)







ఆశ్రమ హాస్పిటల్, ఏలూరు వారి సౌజన్యంతో నేడు అనగా 25-08-2026 తేదీన జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ వైద్య శిబిరం ప్రధాన ఉద్దేశం స్త్రీలలో సంభవించే గర్భకోశ సంబంధిత వ్యాధులు, గర్భాశయ క్యాన్సర్ మరి యు రొమ్ము క్యాన్సర్ (బ్రెస్ట్ క్యాన్సర్) వంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, సకాలంలో నివారణ చర్యలు చేపట్టడం. ఇందులో భాగంగా మహిళ లకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. దీర్ఘకాలికంగా గర్భకోశ సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్న మహిళలను నిపుణులై న వైద్యులు పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి గైనకాలజీ మరియు రేడియాలజీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు హాజరై సేవలందించనున్నారు.ఈ సందర్భంగా జీలుగుమిల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మణికంతేశ్వర్ మరియు ఆశ్రమ హాస్పిటల్ సిబ్బంది పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజుని మర్యాదపూర్వకంగా కలిసి, మెగా మెడికల్ క్యాంప్ ఉద్దేశాలను వివరించి, కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జీలుగుమిల్లి మండలం లోని మహిళలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసర మైన వైద్య పరీక్షలు చేయించు కోవాల ని కోరారు. మెగా మెడికల్ క్యాంప్‌ను విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నార్సింగి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### సువర్ణ హత్య కేసులో డొమ్మరి రాజుకు యావజ్జీవ కారాగార శిక్ష.. రూ.20 వేల జరిమానా

హైదరాబాద్, ఆగస్టు 24, (ప్రజా వీక్షణం):



నర్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో 2021లో చోటుచేసుకున్న సువర్ణ హత్య కేసులో నిందితుడు డొమ్మరి రాజుకు న్యాయస్థానం యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించింది. కేసు విచారణ అనంతరం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని 10వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ జీవిత ఖైదుతో పాటు రూ.20 వేల జరిమానా విధించింది .పోలీసుల వివరాల ప్రకారం.. 2021 సెప్టెంబర్ 5న మీడింటి సువర్ణ కనిపించడం లేదంటూ ఆమె తల్లి మనమ్మ నర్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషాల్ మార్ట్‌లో హౌస్‌కీపింగ్ సిబ్బందిగా పనిచేసే సువర్ణ సెప్టెంబర్ 4న విధులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలిస్తుండగా విద్యుత్ వ్యాలీ లేఅవుట్‌లో గాయాలతో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందింది. ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో పోలీసులు హత్య కోణంలో దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో సువర్ణతో నిందితుడు డొమ్మరి రాజుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సీసీటీవీ దృశ్యాల్లో నిందితుడు, సువర్ణ ఒకే ద్విచక్రవాహనంపై ఘటనాస్థలికి వెళ్లినట్లు నమోదైంది. ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదం అనంతరం రాజు సువర్ణపై దాడి చేసి గొంతు నులిమి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం ఆమె బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌ను అపహరించి, ఆధారాలను మాయం చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. కాల్‌డేటా రికార్డులు, సీసీటీవీ ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని 2021 సెప్టెంబర్ 22న పోలీసులు అరెస్టు చేశారు.పోస్టుమార్టం నివేదికలో ఊపిరాడకుండా చేయడం, గొంతు నులిమడం, ఛాతిపై బలమైన దెబ్బల కారణంగా సువర్ణ మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. దర్యాప్తు పూర్తిచేసిన పోలీసులు నిందితుడిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం జరిగిన పూర్తిస్థాయి విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో కోర్టు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధించింది.ఈ కేసులో నర్సింగి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్, దర్యాప్తు అధికారి వి.శివకుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.కృష్ణమూర్తి నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేశారు. ఈ వివరాలను సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ ఎ.ముత్యంరెడ్డి వెల్లడించారు.

## ఘనంగా తోట మైసమ్మ బోనాల వేడుకలు

జవహర్‌నగర్, ఆగస్టు 24, (ప్రజా వీక్షణం):



యాప్రల్ తోట మైసమ్మ ఆలయంలో ఆదివారం బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిథున్ స్వామీజీ ఆహ్వానం మేరకు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుంచపు రమ మాట్లాడుతూ తోట మైసమ్మ అమ్మవారి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. మానవాళి పాపకర్మలకు దూరంగా ధర్మకర్మల వైపు నడవాలని, ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం, సకల సంపదలు, మానసిక ప్రశాంతత కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోరికలు నెరవేరాలని అమ్మవారిని వేడుకున్నారు. వేడుకలకు హాజరైన పోలీస్ శాఖకు చెందిన మహిళా సిబ్బంది కళ్యాణికి కుంచపు రమ తాంబూలం అందజేశారు.అమ్మవారికి బోనం సమర్పణ అనంతరం భక్తులకు మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

## ప్రజల సమస్యల త్వరిత పరిష్కారమే లక్ష్యం: నందిగామలో పీజీర్స్ కార్యక్రమం

**నందిగామ (ప్రజా వీక్షణం) - ఆగస్టు 24:**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీజీర్స్ (పబ్లిక్ గ్రీవాన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నందిగామ ఆర్డీవో జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి విశేష స్పందన లభించి మొత్తం 22 వినతులు మరియు ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. వివిధ శాఖల వారీగా అందిన ఫిర్యాదులను పరిశీలిస్తే.. అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన 15 వినతులు రాగా, సర్వే - 1, మునిసిపాలిటీ - 1, ఎక్సైజ్ - 1, ఎలక్ట్రిసిటీ - 1, ఇరిగేషన్ - 1, ట్రాన్స్‌పోర్ట్ - 1 మరియు పోలీస్ శాఖకు సంబంధించి 1 ఫిర్యాదు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు అత్యంత బాధ్యతతో పరిశీలించాలన్నారు. కేవలం కాగితలకే పరిమితం కాకుండా, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితిని పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కొండాయిగుంట దళిత గ్రామానికి స్మశాన వాటిక స్థలం కేటాయించాలి

### జిల్లా కలెక్టర్‌కు దళిత సేన నాయకుల వినతి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా వీక్షణం)**

తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలంలోని కొండాయిగుంట దళిత గ్రామానికి స్మశాన వాటిక స్థలం కేటాయించాలని దళిత సేన నాయకులు జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తిని కోరారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవి ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు దిరుసుపాము కృష్ణమూర్తి, కొండాయిగుంట గ్రామ నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలో దళితులు ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు నిర్వహించేందుకు సొంతంగా స్మశాన వాటిక స్థలం లేకపోవడంతో దూరంలోని అటవీ ప్రాంతానికి మృతదేహాలను తీసుకెళ్లి ఖననం చేస్తున్నారని తెలిపారు. అక్కడ పూడ్చిపెట్టిన సమాధులను అటవీ జంతువులు ధ్వంసం చేయడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. దళిత గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే కొండాయిగుంటలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ కలెక్టర్‌కు అందజేశారు. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు రవి ప్రకాష్ తెలిపారు. అనంతరం నల్లజర్ల మండల తహసీల్దార్‌ను కలిసి ఇదే సమస్యపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సేన కొండాయిగుంట నాయకులు రాజు, అబ్బులు, నాగేశ్వరరావు, ప్రకాష్, వెంకటరావు, సతీష్, ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి మాగంటి బాబు ఆధ్వర్యంలో చాపరాల బలరామకృష్ణ పెద్ద కర్మ -- ఘన నివాళులు

**కైకలూరు ఆగస్టు 24(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం సి.యన్.ఆర్ గార్డెన్స్‌లో మండవల్లి మండలం భైరవపట్నం పి.ఎ.సి.యస్ అధ్యక్షులు కీశే. చాపరాల బలరామకృష్ణ పెద్ద కర్మ కార్యక్రమం సోమవారం అత్యంత విచారకర వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏలూరు పార్లమెంటు మాజీ సభ్యులు, మాజీ మంత్రివర్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు), కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి మాజీ ఛైర్మన్ చింతపల్లి వీర రాజ రాజేశ్వరి, శ్రీనివాసరావు, బొర్రా చలమయ్య, కొత్తూరు విఠల్, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ తదితర ప్రముఖులు, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బలరామకృష్ణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో భాగంగా బంధు మిత్రులు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ప్రముఖులలో మాజీ మంత్రి మాగంటి బాబు ప్రత్యేకంగా నిలిచారు. బలరామకృష్ణ చేసిన సేవలను, సమాజం పట్ల వారికున్న నిబద్ధతను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## పోలవరం నియోజకవర్గంలో వెలిగిన కొత్త వెలుగులు....లక్ష్మన్నగూడెంలో వీధి దీపాలు ప్రారంభం

**బుట్టాయిగూడెం, ఆగస్టు 24:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, బుట్టాయిగూడెం మండలం లక్ష్మన్నగూడెం గ్రామపంచాయతీలో ప్రజల సౌలభ్యం కోసం నూతన వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు బుట్టాయిగూడెం మండల పార్టీ అధ్యక్షులు మగపర్తి సోంబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఎంపీ ప్రత్యేక నిధులు రూ. 4,90,000/- వ్యయంతో గ్రామ పల్లె వీధుల్లో ఈ లైట్లను అమర్చడంతో స్థానిక గ్రామస్తుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులకు, పాదచారులకు ఇకపై ఎలాంటి ఇబ్బందులు ఉండవని కూటమి నాయకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి ఎంట్ర ప్రగడ నాగ సత్య శ్రీనివాసరావు, బుట్టాయిగూడెం మండల జనసేన నాయకులు తీగల గోపాలకృష్ణ , బీజేపీ నాయకులు తుమ్మేటి లక్ష్మి జనార్దన్ , కూటమి నాయకులు పెద్ద వసంతరావు, మాణిక్యాల శ్రీను, పంచాయతీ కార్యదర్శి రవి కిషోర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆటో ఒకరికి గాయాలు..

**దేవరకద్ర ఆగస్టు 24 ప్రజావిక్షణం**

ఆగి ఉన్న లాలిని ఒక ఆటో ఢీకొట్టగా ఒకటి గాయాలు అయిన సంఘటన మండల కేంద్రంలోని స్థానిక భరత్ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం రాత్రి జరిగింది. స్థానిక రైల్వే స్టేషన్లో ఉంటున్నా శ్రీనివాసులు అనే వ్యక్తి ఆటో తీసుకొని గ్రామానికి వస్తుండగా పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో శ్రీనివాసులు గాయపడ్డారు. ఈ సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ వారు అక్కడికి వెళ్లి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రి తరలించినట్లు 108 టెక్నీషియన్ విష్ణు, డ్రైవర్ సైకిల్ తెలిపారు.



## ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

### - అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24(ప్రజా వీక్షణం):**

ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఆర్ఓ పద్మావతితో కలిసి ప్రజల నుంచి వినతులు ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు గృహాలు ఉపాధి విద్యుత్ మౌలిక వసతులు తదితర అంశాలపై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కీలక వేదికగా నిలుస్తోందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వినతుల పరిష్కారంలో జాప్యం నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇతర సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి వాటి పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో కూడా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఆధార పత్రాలతో వినతులు సమర్పిస్తే పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేయవద్దు

### - జీవో 97 రద్దు చేయాలి
### - శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి
### - పాలిటెక్నిక్ విద్యార్థుల నుండి సంతకాల సేకరణ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24(ప్రజా వీక్షణం):**

పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి డిమాండ్ చేసింది. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలలను యాంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేయవద్దని కోరుతూ జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థుల నుంచి సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. జీవో నెంబర్ 97ను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలలను యాంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు నష్టం కలిగించే శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని కోరారు. సాంకేతిక విద్యలో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని అజిత్ తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ ఉపాధ్యక్షులు సంజయ్ నాయకురాలు బండి ప్రియాన్సి సలిగంటి జైదీప్ మానస తదితరులు పాల్గొన్నారు.




## బైక్ అదుపుతప్పి కిందపడి ఒకరికి గాయాలు..

**దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా విక్షణం**

ఒక బైకు అదుపు తప్పి కింద పడడంతో ఆ వ్యక్తికి గాయాలు అయిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై జరిగింది. గ్రామానికి చెందిన అబ్దుల్ సలీం బైక్ తీసుకొని వెళ్తుండగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర అదుపుతప్పి కింద పడడంతో ఆ వ్యక్తికి కుడికాలు విరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే 108 అంబులెన్స్ అక్కడికి చేరుకొని గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించిన వారిలో అంబులెన్స్ కు సంబంధించిన వారు ఈఎంటి విష్ణు, షకీల్ ఉన్నారు.



# చిరుతపులి చర్మం గోర్లు స్వాధీనం

## - నలుగురు వ్యక్తుల అరెస్ట్

## - వివరాలను వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24(ప్రజా వీక్షణం):

చిరుతపులి చర్మం గోర్లను అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిరుతపులి చర్మం గోర్లను అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు వ్యక్తులు చల్లా అనిల్ కుమార్, కుంజ భద్రయ్య, కుంజా గంగరాజు, మడవి కన్నయ్యలను బూర్గంపహాడ్ పోలీసులు టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా చెప్పారు. విశ్వసనీయ సమాచారం మేరకు, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగ బిక్షం, టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో తాళ్లగొమ్మూరు గ్రామం అనిల్ అనే వ్యక్తి ఇంటి వద్ద ఒక చిన్న బ్యాగ్‌తో అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించినట్లుగా తెలిపారు. నిందితులు గత సంవత్సరం వేసవి కాలంలో చింతూరు మండలం గమ్మలకోట గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో గుంతలో పడిపోయి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్న చిరుతపులిని రాళ్లు కర్రలతో కొట్టి భాణాలు విసిరి చంపినట్లు తెలిపారు. అనంతరం దాని చర్మం గోర్లను తొలగించి చర్మాన్ని ఎండబెట్టి గోర్లను భద్రపరిచి ఉంచినట్లు వెల్లడించారు. తరువాత చిరుతపులి చర్మం గోర్లను విక్రయించి డబ్బు సంపాదించాలని ప్రయత్నిస్తుండగా సారపాకకు చెందిన చల్లా అనిల్ కుమార్ అనే వ్యక్తి భూమిని కౌలుకు తీసుకునే వ్యవసాయం




చేయుట కొరకు గమ్మలకోట గ్రామం చింతూరు మండలంకు చెందిన కుంజా భద్రయ్య వద్దకు రాగా అతనిని సంప్రదించినట్లు తెలిపారు. అనిల్ కుమార్ కొనుగోలుదారులను సంప్రదించి విక్రయానికి సహకరిస్తానని చెప్పడంతో కుంజ భద్రయ్య, కుంజా గంగరాజు, మడవి కన్నయ్య ముగ్గురు కలిసి చిరుతపులి చర్మం గోర్లను ఒక చిన్న బ్యాగ్‌లో పెట్టుకుని తాళ్లగొమ్మూరులోని అనిల్ కుమార్ ఇంటికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో చిరుతపులి చర్మాన్ని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి చిరుతపులి చర్మం, 17 గోర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్, ఎస్సైలు నాగ బిక్షం, ప్రవీణ్, సుమన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24(ప్రజా వీక్షణం):

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక అవగాహనను పెంపొందించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను(సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, టేకులపల్లి, మణుగూరు, భద్రాచలం, దమ్మపేట) మంజూరు చేశారు. ప్రతి కేంద్రంలో "విడ్స్ " స్వచ్ఛంద సంస్థ ద్వారా, ముగ్గురు కౌన్సిలర్స్ ను నియమించి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. వారు వారికి కేటాయించిన గ్రామాలలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పొదుపు పెట్టుబడి ఆర్థిక క్రమశిక్షణ బ్యాంక్ లావాదేవీలపై అవగాహన బ్యాంక్ రుణాలు సక్రమ రుణ చరిత్ర అవశ్యకత సైబర్ మోసాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంగా సోమవారం పోస్టర్ ను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, అడిషనల్ కలెక్టర్ విద్యాచందన కలెక్టర్ ఆవిష్కరించారు. ఆర్థిక వ్యవహారాలలో సరైన అవగాహన అప్రమత్తత చాలా అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఈ దిశగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. గ్రామాలలో జరిగే ఈ ఆర్థిక అవగాహన కార్యక్రమాలకు సహకరించే విధంగా గ్రామ స్థాయి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఆర్థిక శిక్షణా కేంద్రాల కౌన్సిలర్స్ పాల్గొన్నారు.



# ప్రజ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





## లబ్ధిదారులకు ఇందిరమ్మ ప్రొసీడింగ్ పంపిణీ చేసిన

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి..

దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా వీక్షణం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 162 మందికి ప్రొసీడింగ్స్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కానీ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే కాకుండా, రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని, అందులో భాగంగా లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీతో పాటుగా నవంబర్ నుంచి రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించే కార్యక్రమాన్ని కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని గుర్తు చేస్తూ, మన రాష్ట్రంలో అమలు చేస్తున్నా ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. అర్హత ఉన్న కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ జీరో విద్యుత్ బిల్లుల సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు సొంతంగా ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ఇప్పటికే సుమారు 1,400 ఇళ్ల మంజూరు ప్రక్రియ పూర్తయిందని, రాబోయే రోజుల్లో మరో 700 ఇళ్లను మంజూరు చేయనున్నామని చెప్పారు. వచ్చే ఏడాది కూడా మరింత మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, పేదలు మరియు సామాన్య ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలు ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, రాములు యాదవ్, అజ్మత్ అలి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ హక్, లీడర్ రఘు, ఖాజా పాషా , మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

## - వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24(ప్రజా వీక్షణం):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ అనామలీస్ మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం అవసరమైన ఓటర్లను విచారణకు పిలిపించి సంబంధిత పత్రాలు ఆధారాలను పరిశీలించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత కచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నోటీసులు జారీ చేసే సమయంలోనే విచారణకు హాజరయ్యే ఓటర్లు సమర్పించాల్సిన అవసరమైన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు ఎలాంటి సందేహాలు లేకుండా ప్రక్రియను వివరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ విచారణ జరిగే ప్రదేశం సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన పత్రాలు ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు బూత్ స్థాయి అధికారులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను కచ్చితంగా అమలు చేయాలని ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎన్నికల విభాగం సూపర్డెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..





## ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా వీక్షణం

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. సోమవారము నియోజకవర్గం లో చిన్నచింతకుంట మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, మరియు వైద్యశాఖ అధికారులతో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, సమావేశమై నియోజకవర్గంలోని వైద్య సేవలపైఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్లు (పీహెచ్ సి లు), హెల్త్ సబ్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ( సిహెచ్ సి లు) ఏర్పాటు చేయడం పై చర్చించారు, నియోజకవర్గంలో ఎక్కడెక్కడ పీహెచ్ సి లు, సబ్ సెంటర్లు అవసరమో గుర్తించి, పీహెచ్ సి లు, సబ్ సెంటర్ల ఏర్పాటుకు సంబంధించి ప్రపోజల్స్ సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా మౌలిక వసతులను బలోపేతం చేయడం, ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో జ్వరాలు, డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన మందులు (డ్రగ్స్) ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలనిఆయన సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలనిఆయన అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో వైద్యశాఖతో పాటు ప్రజలు కూడా భాగస్వాములుఆయన కావాలని కోరారు. తదనంతరం దమగ్నాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీహెచ్ సి ) నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు, మరియు వైద్యశాఖ అధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించారు.

# కళ్యాణ లక్ష్మీ కేసులో ప్రభుత్వానికి స్వల్ప ఊరట

## దివ్యాంగ వధువులకు సాయాం కొనసాగించాలని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్24( ప్రజా వీక్షణం):

తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి స్వల్ప ఊరట లభించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద దివ్యాంగ వధువులకు అందిస్తున్న అదనపు సాయాన్ని కొనసాగించేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వీరికి ఈ పథకాల వర్తింపుపై విధించిన స్టేను హైకోర్టు సోమవారం ఎత్తివేసింది. దివ్యాంగులకు మినహా మిగిలిన వారికి ఈ రెండు పథకాలపై విధించిన స్టే కొనసాగుతోందని స్పష్టం చేసింది. అయితే దీనిపై వాదనలు వినిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల గడువు కోరింది. ఈ పథకాల కింద సాధారణ లబ్దిదారులతో పోలిస్తే దివ్యాంగ వధువులకు 25 శాతం అదనంగా ఆర్థిక సాయం అందించేలా గతంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. సోమవారం ఈ పథకాల అమలుపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. దివ్యాంగుల హక్కుల చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఈ ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనానికి స్పష్టం చేశారు. ప్రభుత్వ వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. దీంతో దివ్యాంగ వధువులకు ఈ పథకాల కొనసాగింపునకు ఆదేశించింది.

# ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

25 మంగళవారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in


## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో వరుస చోరీల కు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగను మిల్స్కాల నీ, సీసీఎస్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచిసుమారు రూ.12 లక్షల విలువైన 70. 19 గ్రాముల బంగారు ఆభ రణాలు, 527.9 గ్రాముల వెండి, రూ.29,875నగదు, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పెద్దపల్లికి చెందిన ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల (27), ప్రస్తుతం మహారాష్ట్రలోని చంద్ర పూర్లో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పగటిపూట తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రివేళ ల్లో చోరీలకు పాల్పడేవాడ ని విచారణలో వెల్లడైంది. గతంలో మహారాష్ట్రలో నాలుగు చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లిన నిందితుడు, బెయిల్పై విడుదలైన అనంతరం మళ్లీ వరంగల్ లో చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి అరెస్టులో ప్రతి భ కనబరిచిన పోలీసు సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అభినందించారు.




## నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఈ నెల 30న నిర్వహించ నున్న నీట్ (పీజీ)–2026 పరీక్షకు పకడ్బందీఏర్పాట్లు పూర్తి చేయాలనిహన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదే శించారు. సోమవారం కలెక్ట రేట్లో వివిధ శాఖల అధి కారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.పరీక్ష ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు కంప్యూటర్ ఆధారి త విధానంలో జరుగుతుం దని తెలిపారు. హసన్పర్తి లోని నోబెల్ టెక్నాలజీ అండ్ సొల్యూషన్స్, రామా రంలోని మోక్షిత్ కంప్యూట ర్స్, వడ్డేపల్లిలోని అయాన్ డిజిటల్ జోన్ కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఉదయం 8.30 గంటలలో పు కేంద్రాలకు చేరుకోవాల ని సూచించారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫ రా, వైద్య సదుపాయాలు కల్పించి పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు.



## టైలర్ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### ముఖ్యమంత్రికి ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ స్వామి వినతి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా వీక్షణం)**

రాష్ట్రంలో టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి కోరారు. ఈ మేరకు అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి టైలర్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా టైలరింగ్ వృత్తిని నమ్ముకుని వేలాది మంది జీవనం సాగిస్తున్నారని, వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. టైలర్లకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు వృత్తి అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం, శిక్షణ, ఆధునిక పరికరాల సమకూర్పునకు ప్రోత్సాహం అందించాలని కోరారు. టైలర్లకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించే విధంగా ప్రత్యేక సంక్షేమ చర్యలు తీసుకోవాలని, వృత్తిని ఆధునికీకరించేందుకు ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. టైలర్ల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆకాశపు స్వామి కోరారు. టైలర్ల సంక్షేమానికి సంబంధించి ఫెడరేషన్ తరఫున పలు అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



## ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగం గా ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభ లు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశిం చారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు.గ్రామ సభల్లో డ్రాఫ్ట్ ఓటరు జాబితాను చదివి వినిపించి, కొత్త ఓట ర్ల నమోదు, పేర్ల సవరణ లు, అభ్యంతరాల కోసం ఫారం–6, 7, 8పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తిం చిన ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో మ్యా పింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న 1.32 లక్షల మందికి నోటీసులు జారీ చేస్తున్నట్లుతెలిపారు. నోటీసుల జారీ, పంపిణీ, యాప్లో ఫొటోలతో వివ రాల అప్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధి కారులను ఆదేశించారు. ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగు ణంగా పకడ్బందీగా నిర్వ హించాలని సూచించారు.




## వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**

వన మహోత్సవంలో భా గంగా జిల్లాలకు నిర్దేశించి న మొక్కల నాటే లక్ష్యాల ను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లోఆమె మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తం గా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టు కోగా ఇప్పటివరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. మంగళవారం అన్ని జిల్లాల్లో భారీగా సా మూహిక మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు. మొక్క లకు జియో ట్యాగింగ్ చేసి, వాటి సంరక్షణను నిరంత రం పర్యవేక్షించాలని ఆదే శించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లా లో ప్రజాప్రతినిధులు, అధి కారులు, స్వచ్ఛంద సంస్థ లు, విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యంతో వన మహోత్సవ లక్ష్యాన్ని చేరు కునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.







## వీరభద్ర స్వామి ఆలయంలో అఖండ దీపారాధన ప్రారంభం..

**దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా విక్షణం**

తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ దైవ సన్నిధిలోని క్షేత్రపాలకుడు వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా వీరభద్ర స్వామికి అర్చకులు నాగరాజు, అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి అఖండ దీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు కూడా వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.





## కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డికి విప్లవ జోహార్లు..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ ప్రజా సంఘాల కార్యాలయంలో సీపీఎం పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, రైతాంగ ఉద్యమ నేత కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించిన మల్లారెడ్డి గారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ రైతులు, వ్యవసాయ రంగ సమస్యలపై విశేషంగా కృషి చేశారని తెలిపారు.నీటిపారుదల రంగానికి సంబంధించిన అనేక ప్రాజెక్టుల చరిత్రను లోతుగా అధ్యయనం చేసి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయ రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే అంశాలపై అనేక విశ్లేషణలు చేసిన వ్యక్తి మల్లారెడ్డి గారని పేర్కొన్నారు. వర్గ పోరాటాల ద్వారానే సమాజానికి విముక్తి సాధ్యమవుతుందని దృఢంగా విశ్వసించిన ఆయన.. తుది శ్వాస వరకు ఎర్రజెండాను విడవకుండా భుజస్కందాలపై మోస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. రైతాంగం, కార్మికులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలపై ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు.మల్లారెడ్డి మరణం రైతాంగ ఉద్యమానికి, సీపీఎం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటు అని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని, ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై మరింత బలంగా ఉద్యమిస్తామని తెలిపారు.విప్లవ జోహార్లు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మీ ఆశయ సాధన కోసం ఉద్యమిద్దాం!ఈ కార్యక్రమంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సీపీఎం పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం నాయకులు కుశల రాజన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్, వికలాంగుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు పండుగ రాజేష్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## వడ్డేపల్లిలో టీబీ నిక్షయ్ శిబిరం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**

టీబీ ముక్త్ భారత్ అభియా న్ ఫేజ్–2లో భాగంగా వడ్డే పల్లి పట్టణ ప్రాథమిక ఆరో గ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సోమ వారం టీబీ నిక్షయ్ శిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎక్స్రే స్క్రీనింగ్, టీబీ పరీక్షలు నిర్వహించ డంతో పాటు వ్యాధిపై ప్రజ లకు అవగాహన కల్పించా రు. 14 ఏళ్లు పైబడిన పిల్ల లు, వృద్ధులు, ధూమపా నం, మద్యపానం చేసేవా రు, హెచ్ఐవీ బాధితులు, తక్కువ బీఎంఐ ఉన్నవా రు, టీబీ బాధితులతో సన్నిహితంగా ఉన్నవారికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వ హించారు. అవసరమైన వారికి ఎక్స్రే, కఫం పరీక్ష లు చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి డీటీసీవో డా. ప్రదీప్రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. మాలిక, ఎన్సీసీ ఆఫీసర్ దీపక్, టీబీ సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎం లు, రేడియోగ్రాఫర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్సీసీ విద్యార్థులు టీబీ వాలంటీర్లుగా సేవలందిం చారు.




## గ్రామపంచాయతీ రహదారి అధ్వాన్నం.. పట్టించుకునే నాథుడు కరువు..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలంలోని కొత్మీర్ గ్రామ పంచాయతీ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాలు కురుస్తుండటంతో రహదారి మొత్తం బురదమయంగా మారింది. అక్కడక్కడా ఏర్పడిన గుంత లతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లే దారి దారుణంగా తయారైంది. బురదలో నడవడానికి వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనుల కోసం పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలన్నా ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షానికే రహదారి మొత్తం బురదమయంగా మారుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు సైతం ఈ రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. బురదలో వాహనాలు జారిపడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన దారికే ఈ పరిస్థితి రావడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అధికారులు ఉన్నప్పటికీ సమస్యను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.రహదారి సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కనీసం తాత్కాలికంగా అయినా రహదారిపై మురం పోసి బురద సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యాలయానికి ప్రజలు సులభంగా వెళ్లేలా రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రహదారి పరిస్థితిని పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఇబ్బందులు పడకుండా రహదారిని సరిచేయాలని కోరుతున్నారు. వర్షాకాలంలో మరిన్ని ఇబ్బందులు తలెత్తకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కొత్మీర్ గ్రామపంచాయతీ రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిని పేదలకు కేటాయించాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**

హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిని నిరుపేద లకు కేటాయించాలని సామాజిక ఉద్యమకారు డు రేణుకుంట్లదుర్గాప్రసాద్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో అధికారుల కు వినతిపత్రం సమర్పిం చారు. గ్రామంలోని సర్వే నంబర్ 246/2/3లో 5 ఎకరాల 8 గుంటల ప్రభు త్వ భూమి ఉందని, ఈ భూమిని నిబంధనలకు విరుద్ధంగా కొందరికి కేటా యించారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. భూమిలేని పేదలకు ప్రభు త్వ భూమిని కేటాయించా ల్సి ఉండగా, కొంతమందికే పరిమితంగా కేటాయించ డం అన్యాయమన్నారు. ప్రభుత్వ భూమిని అధికా రులు వెంటనే పరిశీలించి అర్హులైన నిరుపేదలకు జీవ నోపాధి కోసం కేటాయించా లని డిమాండ్ చేశారు. భూ మిని ప్రభుత్వ అవసరాల కు వినియోగించాల్సి ఉంటే ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయాలని కోరా రు. అధికారులు స్పందించ కపోతే ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఉద్యమం చేపడతామని దుర్గాప్రసాద్ మాదిగ అన్నారు.




# కారులో మహిళ మృతదేహం.. హత్య కేసును ఛేదించిన పోలీసులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 24 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్ట్ సమీపం లో కారులో లభ్యమైన గుర్తుతెలియని మహిళ మృతదేహం కేసును పోలీ సులు ఛేదించారు. ఈ కేసు లో ఎల్కతుర్తికి చెందిన ఏడెల్లి వినోద్‌కుమార్‌రెడ్డి (34)ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 21న చెక్‌పోస్ట్ సమీపం లోని గల్లీలో పార్క్ చేసిన కారు నుంచి దుర్వాసన రావడంతో స్థానికులుగ్రామ కార్యదర్శికి సమాచారం ఇచ్చారు. కారు డిక్కీలో మహిళ మృతదేహాన్ని గుర్తించిన అనంతరం పోలీ సులకు ఫిర్యాదు చేయడం తో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వరంగల్ సీపీ, సెంట్రల్‌జోన్ డీసీపీ ఆదేశాల మేరకు కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేశారు. దర్యాప్తులో మృతురాలిని గోదావరి ఖనికి చెందిన మానసగా గుర్తించారు. చిన్ననాటి నుంచి పరిచయం ఉన్న వినోద్‌కుమార్‌రెడ్డితో ఆమె సన్నిహితంగా ఉండేదని పోలీసులు తెలిపారు. ఈ నెల 18న కరీంనగర్‌లోని వినోద్‌కుమార్‌రెడ్డి గదిలో వివాహం విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగినట్లు, అనంతరం మానసను గొం తు పిసికి హత్య చేసినట్లు నిందితుడు విచారణలో అంగీకరించినట్లు పోలీసు లు వెల్లడించారు. మృతదే హాన్ని కారులో తరలించి ఎల్కతుర్తి మార్కెట్ చెక్ పోస్ట్ సమీపంలో వదిలిన ట్లు తెలిపారు. నిందితుడి ని కోర్టులో హాజరుపరచను న్నట్లు పోలీసులు పేర్కొ న్నారు. కేసును ఛేదించిన ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ నరసింహా రావు, హెచ్‌సీ విఠల్‌రావు, పోలీసు సిబ్బందిని ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి అభినందించా రు.




# రాష్ట్ర మాజీ టీఎన్జీవో అధ్యక్షునికి స్వాగతం..

**దేవరకద్ర ఆగస్టు 24 ప్రజావిక్షణం**

విదేశీ (అమెరికా) పర్యటనను ముగించుకొని సోమవారం స్వదేశానికి తిరిగి వచ్చిన మాజీ టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,ని వారి స్వగృహంలో టి పిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మహబూబ్ నగర్ జిల్లా పిఆర్టియు మాజీ అధ్యక్షులు గట్టు వెంకట్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి ,శేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు.. తక్షణ పరిష్కారానికి సర్పంచ్ లక్ష్మీ( గోపాల్), ఉప సర్పంచ్ భారత్ డిమాండ్....

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 24 (ప్రజా వీ క్షణం న్యూస్)**

కొము రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా:కాగజనగర్ మండలం వంజిరి గ్రామపంచాయతీ పరిధిలోని నందిగూడ, మహాన్ గూడ, వంజిరి, గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీ (గోపాల్), ఉప సర్పంచ్ భారత్, ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామాల్లో పలుచోట్ల విద్యుత్ పోల్స్ సమస్యలు, లూజ్ వైర్లు వేలాడుతూ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్,కు ఫిర్యాదు అందజేశారు. గ్రామాల్లో ప్రమాదకరంగా మారిన విద్యుత్ పోల్స్‌ను పరిశీలించి అవసరమైన చోట కొత్త పోల్స్ ఏర్పాటు చేయడంతో పాటు, కిందకు వేలాడుతున్న లూజ్ వైర్లను వెంటనే సరిచేయాలని కోరారు. విద్యుత్ తీగల సమస్యల కారణంగా ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున అధికారులు దీనిని అత్యవసర సమస్యగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే నందిగూడ, మహా న్ గూడ, వంజిరి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ను కోరినట్లు తెలిపారు.గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని సర్పంచ్ లక్ష్మీ (గోపాల్), ఉప సర్పంచ్




భారత్, తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ వ్యవస్థను సురక్షితంగా, మెరుగ్గా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, శీలం వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో చింతలపూడి మండలం రేచర్లలో అట్టహాసంగా నూతన వధూవరుల వివాహ వేడుక

**రేచర్లం:ఆగష్టు 24(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ గ్రామమైన రేచర్లలో కాల్నీడి కొమరయ్య నాయుడు (జమిందార్) మేనల్లుడి వివాహ వేడుక అత్యంత వైభవంగా, అత్యంత అద్భుతమైన పండుగ వాతావరణంలో కనులపండువగా నిర్వహించబడింది. ఈ వేడుకకు ఉమ్మడి జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలోని పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో విచ్చేసి నూతన వధూవరులను మనసారా ఆశీర్వదించారు.ఈ అరుదైన మరియు ఆనందకరమైన శుభకార్యానికి విచ్చేసి నూతన దంపతులకు తమ ఘనమైన ఆశీస్సులు అందించిన ప్రముఖులలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాల్నీడి రాంబాబు, ఏపీ గుంట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాధనాల భూసిబాబు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అలాగే ఈ వేడుకలో కాకర్ల అప్పలరాజు, కాల్నీడి సత్తిబాబు, గాంధీ, పవన్, నాగరాజు, సురేష్ తదితరులు విచ్చేసి నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబాల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన వధూవరులను దీవించి, విందు కార్యక్రమంలో పాల్గొని వేడుకను మరింత దిగ్విజయం చేశారు.



# వైభవంగా కలంపూడి రామకృష్ణ నిశ్చితార్థ వేడుక .......అట్టహాసంగా హాజరైన రాజకీయ ప్రముఖులు మరియు నాయకులు

**ఎంగేజ్మెంట్ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన టిడిపి యువ నాయకులు శీలం సాయి వినయ్**

**సూరంపూడి ఆగష్టు 24(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం మండలం, బొర్రంపాలెం పంచాయతీ సూరంపూడి గ్రామానికి చెందిన కలంపూడి రామకృష్ణ ఎంగేజ్మెంట్ (నిశ్చితార్థం) వేడుక అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగింది. ఈ సుదినాన నూతన వధూవరులను ఆశీర్వదించడానికి ఇరు కుటుంబాల బంధుమిత్రులతో పాటు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, స్థానిక పెద్దలు భారీ సంఖ్యలో విచ్చేశారు. ఈ వేడుకకు విచ్చేసిన ప్రముఖులలో టిడిపి యువ లీడర్, మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు స్వయంగా వేడుకలో పాల్గొని కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు ఈ వేడుకను మరింత దిగ్విజయవంతం చేసిన ప్రముఖులు జంగాల సత్యనారాయణ , గూట్ల రామారావు , శివంగుల సత్యనారాయణ , వెదుళ్ళ నాగేశ్వరరావు , బోనాల కాంతారావు , చిలక ఏసుబాబు తంబి, గంటా భరత్ గారు, గెడ్డం బాలరాజు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. బంధుమిత్రుల రాకతో సూరంపూడిలో పండుగ వాతావరణం నెలకొనగా, వేడుకలో ఏర్పాటు చేసిన ఆతిథ్యం అందరినీ ఆకట్టుకుంది. రాజకీయ ప్రముఖులు, టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఈ కార్యక్రమం స్థానికంగా ప్రధాన చర్చనీయాంశంగా మరియు వేడుకల కేంద్రబిందువుగా మారింది.



# బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ - నేడు ఆయన జయంతి

వెనుకబడిన వర్గాల నుండి ఒక చదుకున్న వ్యక్తి తను వచ్చిన సమాజం అభివృద్ధి గురించి నిస్వార్థంగా , నిబద్ధతతో పని చేస్తే ఎలాంటి మార్పు ఉంటుందో ఉదాహరణే బీపీ. మండల్ జీవితం. బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడు, మాజీ బీహార్ ముఖ్యమంత్రి ,సంఘ సంస్కర్త. అతను రెండవ వెనుకబడిన తరగతుల కమీషన్ (మండల్ కమీషన్ గా సుపరిచితం) కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమీందారీ (భూస్వాములు) కుటుంబం లో న్మించాడు. కమీషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్"(ఓబీసీ) (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది. బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945–51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామ మైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడ కూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్దమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్.ఎస్.పి) లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్ గా నియమిం చబడ్డాడు.1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్ధుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1 న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమీషన్ వేసి విచారణ చేయించాడు. ఆ కమీషన్ నివేదికను బయలుప రచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది. ప్రధానితో అతను మాట్లాడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అతను తరచూ తన మంత్రులకు, "ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలల్లో ఏ కులతత్వాన్ని సహించవద్దు" అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించాడు.1967 మార్చి 5న అతను సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ ) ని స్థాపించాడు. 1967 నుండి 1970 వరకు లోక్‌సభ సభ్యునిగా ఉన్నాడు. 1972 లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యాడు. 1972 లో అప్పటి బీహార్ ముఖ్య మంత్రి పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించాడు. ఆ తర్వాత 1974 లో శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వములో నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమములో పాల్గొన్నాడు. 1977 లో జనతా పార్టీ తరపున లోక్ సభకి ఎన్నికై 1979 వరకు కొనసాగాడు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకి ంచాడు. మండల్ తన రాజకీయ జీవితంలో సోషలిస్ట్ రాజకీయాల ఆలోచనపరుడిగా పని చేసాడు.మండల్ కమీషన్ 1978 డిసెంబరులో మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులు గల పౌర హక్కుల కమీషన్ వేసాడు దీనిని మండల్ చర్మన్ గా వ్యవహరించాడు. అతని కమిషన్ నివేదిక 1980 డిసెంబర్ 31 లో పూర్తయింది. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలలో ఇతర వెనుకబడిన తరగతుల (ఒ.బి.సి) అభ్యర్థులకు రిజర్వు సీట్లను ఒక నిష్పత్తి ప్రకారం కేటాయించాలని సిపారసు చేసాడు. వ్యక్తిగత జీవితం అతను 1982 ఏప్రిల్ 13 న మరణించాడు. అతని భార్య సీతా మండల్. వారికి ఐదుగురు కుమారులు ఉన్నారు. వారు రవీంద్రనాథ్ యాదవ్, సచీంద్రనాథ్ యాదవ్, మణీందర్ కుమార్ మండల్, గిరీంద్రనాథ్ మండల్, జ్యోతీంద్రనాథ్ యాదవ్. అతనికి రేనూ సింగ్, వీణా మండల్ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.భారత ప్రభుత్వం 2001లో అతని గౌరవార్థం ఒక పోస్టల్ స్టాంపును విడుదలచేసింది. 2007లో స్థాపించబడిన ఒక కళాశాలలు "బి.పి.మండల్ ఇంజనీరింగ్ కళాశాల" అని నామకరణం చేసారు.


Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com